# మేడవేసి చూడు

**కవన శర్మ**



శకుంతలకి నిర్వాకం చెయ్యాలన్న కోర్కె దయ్యంలా పట్టుకొంది.

"అదేమిటె పందెం వెయ్యకుండా అట్లా కూర్చుండిపోయావు" అని అడిగింది శకుంతలకి అత్తగారైన శారదమ్మకి అత్తగారైన శాంతమ్మ.

శకుంతల జవాబు చెప్పలేదు

"దబ్బున నాలుగు వేసి నీ జోడీతో మీ అత్తగారి జోడీ చంపు" అని శాంతమ్మ తొందరపెట్టింది మళ్ళీ శకుంతల్ని. నిజానికి శకుంతల రెండు వేస్తే శాంతమ్మ జోడీ చస్తుంది. శకుంతల ఆ పని చెయ్యటం శాంతమ్మకిష్టంలేదు.

శాంతమ్మ శకుంతల దృష్టిని తన జోడీ మీద కేంద్రీకరించడానికి చేసే ప్రయత్నం శారదమ్మకి నచ్చలేదు. అయితే ఆవిడ తన అత్తగారు తను అంత సూటిగా అనలేదు. అందుకని—

"శకుంతల నా జోడీ చంపితే ఆ పైన ఆ వెనకాతలే ఉండి మీరు రెండు వేసి శకుంతల జోడీ చంపి త్వరగా పండిపోదురు గాని" అంది శారదమ్మ నవ్వుతూ శాంతమ్మతో.

ఆటలో మిగిలిన ఇద్దరు ఎత్తుకు పై యెత్తులు వేస్తున్నా శకుంతల అలీనంగా ఉండిపోయింది. శకుంతలకి నిజానికి అష్టాచెమ్మా ఆట అర్థమై చావదు. అందులో బోలెడు లెక్కలున్నాయి. రెండో ఎక్కం కుణ్ణంగా రావాలి. లెక్కల బాధ పడలేక బాటనీతో ఎమ్మెస్సీ చదివి లెక్కలు మర్చిపోయింది. శేషగిరిని పెళ్ళి చేసుకొని బాటనీ మర్చిపోయింది. శకుంతలకి మహా నచ్చని రెండు విషయాల్లో మొదటిది, డాబా మీద వెన్నెల్లో తన భర్తతో కూర్చుని చందమామని చూస్తూ కబుర్లు చెప్పకొంటుంటే శేషగిరి సంభాషణలో శకుంతల అందం, ఆమెకి తన పట్ల గల ప్రేమ కాకుండా అంకెలు గ్రాటా తీసుకురావటం మొదటిది. అసలు ఏ సమయంలోనైనా కూడికలు, తీసివేతలు, గుణకారాలు, భాగహారాలు చెయ్యాల్సిరావటం రెండోది. అందుకని మామూలుగా శకుంతల ఆటలో పందెం మాత్రం వేస్తూ ఉంటుంది. మిగిలిన ఇద్దరు శకుంతల కాయల్ని వాళ్ళకి వీలుగా నడుపుతూ ఉంటారు. ఒకోసారి అత్తగారి కాయ చంపాలా, అత్తగారి అత్తగారి కాయ చంపాలా అన్న సమస్య వస్తూ ఉంటుంది ఆటలో. శకుంతలధర్మంగా ఆ క్రితంసారి తను ఎవరిది చంపిందో వాళ్ళది కాక రెండోవాళ్ళది చంపుతుంది. ఈరోజు శకుంతల పందెం కూడా వెయ్యకుండా ఆలోచిస్తోంది. ఆ పిల్ల మనసక్కడ లేదు.

"నా కాయలాటలోంచి తీసెయ్యండి. నే నోడిపోయాను. నే నోడిపోయాను" అని అంది గంభీరంగా, ఆపైన లేచి తన పడక గదికి వెళ్ళిపోయింది.

శేషగిరి సాయంత్రం యూనివర్సిటీనుంచి వచ్చేసరికి శకుంతల తలకి వాసెన కట్టు కట్టుకొని నిలువుగా తిలకపు బొట్టు పెట్టుకొని, కొంగు ముఖంమీద కప్పకొని పడుకొని ఉంది. అదిచూసి శేషగిరి,

"ఏ కొంప లంటుకున్నాయి?" అని అడిగాడు.

"మీరు వందలకొద్దీ కట్టారుకదా అవి" అని శంకుంతల బుస్సుమని జవాబిచ్చింది.

శేషగిరికి గాలివాటం అర్థం కాలేదు.

"వందలకొద్దీ కట్టానని నేవనలేదే!"

"నేను అంటున్నానుగా."

"ఎందుకంటున్నావ్ ?"

"కట్టారు కనక."

"ఎక్కడ ?"

**పెద్దకథ**




# మేడ వేసిచూడు

"వా వెత్తిమీద."

"ఓహో!"

"తెలిసిందా ?"

"ఎందుకీ ధోరణి ?"

"మీరు వందలకొద్దీ కొంపలు కట్టారు కనక."

"ఆ మాట నే ననందే."

"పోనీ నే నంటున్నానుగా."

శేషగిరికి మతి పోయింది. సంభాషణ లైను మార్చాల్సిన అవసరం అర్థమైంది కాస్సేపటికి.

"నేను కట్టలేదుకదా శకూ!" అన్నాడు.

"మరైతే ఎందుకు కట్టలేదు?" శకుంతల ఈసారి బుస్సుమనలేదు. ఆ ప్రశ్నలో అర్థింపు ఉంది. ఆమె కళ్లల్లో నీటిముత్యాలున్నాయి.

"ఎందుకు కట్టాలో తెలియక. మనకి బందర్లో గొడుగు పేటలో ఇల్లుంది. ఈ ఊళ్లో ఈ యిల్లుంది. ఇంకా మరో ఇల్లెందుకు కట్టాలి?" శేషగిరి ఆశ్చర్యంగా అడిగాడు.

"అందుకే" అంది పట్టుదలగా శకుంతల.

"అందుకా! ఎందుకు ?"

"గొడుగు పేటలో ఆ యిల్లు మీ తాతల నాటిది. దాన్ని విప్పి కట్టించారు మీ తాతగారు. ఆవిషయంలో మీ మామ్మగారు చేసిన నిర్వాకం ఏమిటో ఆవిడ నోట మీరెప్పుడూ వినలేదు అనుకొంటాను. ఈ యిల్లు మీ నాన్నగారు కట్టారు. దానికి మీ అమ్మగారు బోలుడు నిర్వాకం చేసి సహాయపడ్డారు. ఈ యింటి కోడళ్లంతా ఇంతో అంతో నిర్వాకం చేసారు. మరినేను. నాకాఅదృష్టం లేదు" అని శకుంతల మళ్లీ ధోరణి మార్చుకొని శేషగిరిని కౌగలించుకొని భోరుమని ఏడ్చింది.


కౌగిలి సుఖాన్ని అరక్షణం అనుభవించాడు శేషగిరి. ఇంతలో శకుంతల ఏడుపు లీలగాను, ఆపైన గట్టిగాను తరువాత భోరుమని వినిపించింది. "ఒహో! ఇది శృంగారం కాదు. విషాదం అన్నమాట" అనుకొని "ఇవాళ నీకేమైంది శకూ! నీ నిర్వాకం ఏడ్చినట్టుందని అన్నారా ఎవరన్నా? నీకు తెలుసునో లేదో కొన్ని ఏడుపులు చాలా అందంగా ఉంటాయి. ద్వాపరయుగంలో సత్యభామ ఏడుపు, ద్వారకా నగరంలో శకుంతల ఏడుపు..." అని అనునయించాడు శేషగిరి.

చక్కటి ఏడుపుతో ఎర్రబడ్డ కళ్లని చక్కగా సగం తెరిచి తల అడ్డంగా ఊపింది శకుంతల. నిర్వాకం గొడవ ఎల్లా మొదలైందని శేషగిరి లాలిస్తూ అడగ్గా అడగ్గా శకుంతల చెప్పడం మొదలు పెట్టింది.

"ఇవాళ అత్తగారు, నేను, అమ్మమ్మగారు కూర్చుని అష్టాచెమ్మా ఆడుతున్నాం. అప్పుడేమో వాళ్లిద్దరు మాటల్ని నిర్వాకం వేపు మళ్లించారు. గొడుగుపేట ఇంటి విషయంలో అమ్మమ్మగారి నిర్వాకం గురించి అమ్మమ్మగారు చెప్పారు. ఈ యింటి విషయంలో తనెంత కష్టపడ్డారో అత్తగారు చెప్పారు. ఓపిగ్గా విన్నాను. ఆపైన సంసారంలో ఏదైనా పొదుపు, నిర్వాకం జరిగితే ఆడదానివల్లే జరగాలి అని హెచ్చరించారు. చివర 'నువ్వూ నీ మొగుడు డబ్బు సినిమాలకి హోటళ్లకి తగలేస్తారు. పదిహేడేళ్లగా ఉద్యోగం చేస్తున్నాడన్న మాటేకాని చిల్లిగవ్వ దాచలేదు. మీకున్న ఇద్దరాడపిల్లలు పెళ్ళికి చప్పున ఎదిగొస్తారు. జాగ్రత్త! అంటూ నాకు కడుపునిండా గడ్డి పెట్టారు."

"నే ననుకొంటూనే ఉన్నాను. వీధిగేటు తెరిచి ఇంట్లోకి వస్తూనే ముందువేపు ఒక్క గడ్డిపరకైనా లేదేమా అనుకొన్నాను. వేనుకవేపు కూడా ఉండి ఉండవు. నేనింకా అటుకేసి వెళ్లలేదు. అందుకని నిర్ధారణగా

(60 వ పేజీ చూడండి)



కె. యస్. ఆర్. — దువ్వూరు

నాకు మోటారు సైకిల్ ఏక్సిడెంట్‌లో ఎడమ చేయి భుజమునకు బెత్తెడు దూరములో ఎముక విరిగినది. పుత్తూరుకట్టు కొద్ది రోజులు కట్టించినాను. తరువాత వెల్లూరులో కట్టు కట్టించినాను. ఇప్పుడు అతుక్కున్నదని కట్టు విప్పేసినారు. కాని చెయ్యి పైకి ఎత్తలేకుండా వున్నాను. నివారణోపాయం తెల్పండి?

* క్లావికిల్ అనే ఎముక విరిగిన కొన్ని నెలల వరకూ చెయ్యి మామూలుగా పైకి ఎత్తటానికి రాదు. కొద్ది కొద్దిగా చేయి పైకి ఎత్తి పట్టుకొంటూ ప్రతిరోజూ కొంచెంసేపైనా వ్యాయామం చేయవలసి ఉంటుంది. దాదాపు మూడు, నాలుగు నెలలు అలా చేసిన తర్వాత మాత్రమే చెయ్యికొద్దిగా స్వాధీనానికి వస్తుంది.

టి. ఎన్. కె. — పలాస

ఆడవారితో 'గొనేరియా' రోగం ఎలా వస్తుంది? ఈ రోగం వచ్చిందని తెలుసు

# డాక్టరు సలహాలు

కోవటం ఎలా? ఇది వస్తే దీనికి ఏ ఏ మందులు వాడాలి?

* "గొనోరియా" రోగం ఉన్న మగవారితో సంభోగించినప్పుడు స్త్రీలకి ఈ రోగం రావటం జరుగుతుంది. ఈ రోగం వచ్చినవారికి జననేంద్రియంలో మంట, తెల్లగా చీము వంటి పదార్థం మూత్రనాళం నుంచి కారటం, దురద మొదలయిన లక్షణాలు ఉంటాయి. ఆ భాగంలోనించి వచ్చే చీము వంటి పదార్థాన్ని మైక్రోస్కోప్‌లో పరిశీలించి చూస్తే రోగ నిర్ధారణ అవుతుంది.

ఈ రోగానికి వైద్యుల సలహా ప్రకారం "లాంగ్ యాక్టింగ్ పెన్సిలిన్" వాడవలసి ఉంటుంది. పెన్సిలిన్ శరీరానికి పడనివారికి టెట్రామైసిన్ వంటి మందులు వాడవచ్చును.

కె. ఎస్. — తెనాలి.

నాకు పిరియడ్స్ అయిన 10 వ రోజు నుంచి 16 రోజుల వరకు, మరలా 5, 6 రోజులలో పిరియడ్స్ వస్తాయనగా 'వైట్ డిస్చార్జి' అవుతుంది. ఇది పెద్ద జబ్బేమోనని అనుమానంగా వున్నది. నాకు పెండ్లయి 3 సంవత్సరములు అయినది. పిల్లలు ఇంకా కలుగలేదు. డి అండ్ సి చేయించుకున్నాను. ఏమీ లోపంలేదన్నారు. ఈ 'వైట్ డిశ్చార్జి' అయితే పిల్లలు పుట్టరా?

* వైట్ డిశ్చార్జి అవటానికీ, పిల్లలు పుట్టకపోవటానికి పెద్దగా సంబంధం లేదు. మీ వారిని "సెమెన్ అనాలిసిస్" చేయించుకోమనండి. ఆ టెస్ట్‌లో ఫలితం సరిగా ఉన్నట్లయితే మీరు లేడీ డాక్టర్లవద్ద మిగతా పరీక్షలు చేయించుకోవటం మంచిది.

— డా॥ కె. వెంకటేశ్వరరావు

---

# మేడ వేసిచూడు

(18 వ పేజీ తరువాయి)

చెప్పడంలేదు. కాని ఉత్త ముందువేపు దానితో కడుపెక్కడ నిండుతుంది, నా మొహం!" అన్నాడు శేషగిరి, తన హాస్యానికి తనే మురిసిపోతూ. శకుంతల పెడముఖం పెట్టింది. శకుంతల అటువేపు తిరిగి నవ్వుకుంటోందని శేషగిరి తప్పించనా వేసి,

"నేను వచ్చి ఇంతసేపైనా కాఫీనీళ్ళివ్వలేదు. టిఫిన్ పెట్టలేదు. ఎందుకు చెప్మా! అనుకొన్నాను. అర్థమైంది. గడ్డితిన్నమ్మకి మొగుడాకలి తెలియదనికదా పెద్దలు నుడువుదురు" అని పుంజుకొన్నాడు.

"సిగ్గు లేకపోతే సరి" అంది శకుంతల టపీమని. ఇటువంటి మాటలు పెళ్ళయి పదేళ్ళు గడిచి పదకొండో సంవత్సరం అడుగు పెడ్తూనే అనడం మొదలు పెట్టింది. శేషగిరి శకుంతల మాటల్ని పట్టించుకోడం మానేయటం మొదలు పెట్టింది కూడా అప్పుడే.

"పెద్దలకా?" అన్నాడు శేషగిరి.

"సంతోషిస్తున్నారు" అంది శకుంతల.

"పోన్లే అదే పెన్ థవుజెండ్స్. ఇంత సేపు ఏడుస్తున్నావు అనుకొని బెంగపడి పోతున్నాను."

శకుంతల కోపం ఒక్కసారి అగ్నిపర్వతంలా బద్దలయింది.

"మీకు ఇదే పెన్ థవుజెండ్సా! అవును మరి. నిజంగా పెన్ థవుజెండ్స్ ఎప్పుడైనా కళ్ళ చూస్తే కదా! లేనప్పుడేం చేస్తాం. ప్రతీదాన్ని చూసి ఇదే పెన్ థవుజెండ్స్ అగే పెన్‌థవుజెండ్స్ అంటూ ఉంటాము మతి భ్రమించిన వాళ్ళలాగా."

"ఎంతమాటన్నావ్! ఎంత మాట విన్నాను!"

"మరో అంతమాట అంటున్నాను, ఇది కూడా వినండి. మరో ఏడాది లోపల నాచేత నిర్వాకం చేయించండి. దానికి పునాది రెండు మూడ్రోజుల్లో వేయండి. అత్తగారి ముందు, అమ్మమ్మగారి ముందు నేను తలెత్తుకొని తిరిగేలా చెయ్యండి. ఆ పునాది పడేవరకు ఈ వంచిన తలెత్తుకొని తిరగను" అంటూ శకుంతల భీషణ ప్రతిజ్ఞ పట్టింది. ఆ తరువాత శకుంతల వంచిన తలతో తిరగటం మొదలు పెట్టింది.

శాంతమ్మ "జలుబుకి మెడ బెణికిందేమిటే శకుంతలా! కాస్త మిరియాల కషాయం పెట్టనా" అని అడిగింది కూడాను.

శారదమ్మ "ఏమైందమ్మా ఏ మెడకి" అని అడిగింది.

శకుంతల ఇద్దరికి ఒకటే సమాధానం చెప్పింది—

"మా ఆయన చేయించిన నగల బరువుకి నా మెడ వంగిపోయింది" అని.

శకుంతల దేనికో శేషగిరి మీద యుద్ధం ప్రకటించిందన్న విషయం ఇంట్లో వాళ్లందరికి అర్థమైపోయింది. శేషగిరితో తల్లి "ఒరేయ్ శేషుడూ! శకుంతల మనస్సు ఎందుకో బాధ పడ్తోంది. కాస్త బుజ్జగించి కనుక్కో" అంది.

తండ్రి సుబ్బారావు "ఏదన్నా కావాలంటే చేసిపెట్టు" అని శేషగిరిని శాసించాడు.

నాయనమ్మ శాంతమ్మ "అది మిరియాల కషాయం కూడా వద్దంది. దాని మనస్సు చాలా నొచ్చుకొన్నట్టుంది"అంది. శాంతమ్మ బెల్లం వేసి మిరియాల కషాయం చాలా రుచిగా పెడ్తుంది. శకుంతలకి చీటికి మాటికి జలుబు చేస్తుంది. శాంతమ్మని అడిగి కషాయం పెట్టించుకొని తాగుతుంది. శకుంతల జీవితంలో మిరియాల కషాయం ఓ తియ్యని బాధ.

"నాన్నగారు! అమ్మ మమ్మల్ని ఊరికే కోప్పడ్తోంది" అని కంప్లెయింట్ చేసారు పిల్లలు శారద, పద్మ.

ఇంట్లో అందరిచేత ఆ విధంగా చెప్పించుకొన్న శేషగిరి ఆ రాత్రి శకుంతల్ని దగ్గరికి తీసుకొని "నా బుజ్జివి కదమ్మా! నాకు బోలుడు కాకపోయినా కనీసం ఒక మిద్దో ఒక మేడో కట్టించాలని ఉంది. కాని శక్తి లేదు. చేతకాక ఊరుకొన్నాను" అని నవ్వుచెప్ప బోయాడు.

"మీరే డిపార్ట్మెంటులో రీడరు!" అని శకుంతల అమాయకంగా వినిపించే ప్రశ్న వేసింది.

"సివిలింజినీరింగ్‌లో."

"మీరు కుర్రాళ్ళ కేసేమి సబ్జెక్ట్స్ చెప్తారు?"

శేషగిరికి ప్రశ్నకి జవాబు కంఠతా వచ్చు. యు.జి.సి.కి మూడుసార్లు, పి.ఎస్.ఐ.ఆర్.కి రెండుసార్లు, నేషనల్ డైరక్టరికి ఒకసారి, సెనేట్ కోసారి, ఎకడమిక్ కౌన్సిల్ కోసారి, యూనివర్సిటీ ఆన్యువల్ రిపోర్టు కోసారి, సిండికేట్ కోసారి, చొప్పున ఏడాదికి ఓ పది హేనుసార్లు రకరకాల ప్రొఫార్మాల్లో ఆ ఇన్

# మేడ వేసిచూడు

ఫర్మేషనే ఇస్తూ ఉంటాడు. ఇల్లా పది హేనుసార్లు ఇవ్వటం విసుగనిపిస్తే,

"మొన్ననే కదా ఇచ్చాం. అదే వాడండి" అని ఎవరన్నా అంటే,

"బాగుంది. పాతవాళ్ళు కొంతమంది వెళ్ళిపోయిఉంటారు. కొత్తవాళ్ళెవరి వుంటారు. ఎవరెవరెక్కడున్నారో మాకేం తెలుసు. అందుకే అదే ఇన్‌ఫర్మేషన్ మరోసారి ఇవ్వండి" అంటూ అడిగారులు.

"హైడ్రాలిక్స్, ఇంగ్లీషు, అప్లయిడ్ మెకానిక్స్, సర్వేయింగ్ బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్ ప్లానింగ్ డ్రాయింగ్."

"వివరివి మరోసారి చెప్పండి."

శేషగిరి గొంతులో గొణుగుడు. "ఇళ్ళు కట్టటం గురించి నాకు తెలిసినవాటిలో గయుటం." ఒకసారి తడుముకోకుండా చెప్పాడు శకుంతల కర్థమయ్యేలా.

"ఏం పాఠాలు చెప్తు చెప్తున్నారో ? తెలుసుకుందామా ?"

"ఎంత మాటన్నావు? మా ప్రిన్సిపాల్ కూడా ఎప్పుడూ అనలేదు."

"అంటే మీకు ఇల్లు కట్టడం తెలుసు అని మీరే ఒప్పుకొంటున్నారన్న మాట. మరి ఎందుకు కట్టరు? నా ముచ్చటెందుకు తీర్చరు?"

"ఇల్లు కట్టించడం నాకు కరతలామలకం. కాకపోతే పుస్తకామలకం."

"తలామలకం అంటే ఏమిటండీ ?" శకుంతల శేషగిరి వేపు తిరిగి అడిగింది.

"తలకి చుట్టుకొన్న రోకలి."

"ఏదో సరదాగా అడిగితే విసుక్కుంటారేం."

"ఏ సరదాలంటే నాకు విసుగులేదు. ఇప్పుడు సూత్రమే ఉంది."

"అయితే ఓ యిల్లు కట్టుకొందామా?" తేరి చూస్తున్న శకుంతల ఉత్సాహంగా అడిగింది.


రాన్‌బాక్సీవారి గార్లిక్ పెర్ల్స్
సంపూర్ణారోగ్యానికి సహజ పద్ధతి

పచ్చి వెల్లుల్లి తినకూడదా ?



వెల్లుల్లి రసం శరీరంలో పని చేయాలంటే పొట్టు తీసిన వెల్లుల్లిపాయలను బాగనము లాలి. నమిలితే నోరంతా పచ్చి వెల్లుల్లివాసన. నమలకుండా మింగితే అవి జీర్ణంకావటం కష్టం. అందులోని రసమంతా శరీరంలోకి రాదు.



వంటలో వెల్లుల్లివాడితే చాలదా?!
వండటంతో వెల్లుల్లిలోని ఔషధ గుణాలు నశిస్తాయి.

వెల్లుల్లిలోని ఔషధగుణాలు అనాదినుండి తెలిసినవే. అన్నిరకాల అనారోగ్యాలను పోగొట్టటంలో వెల్లుల్లివిలువను వైద్యనిపుణులు గుర్తించారు. వెల్లుల్లిని వంట కాల్లో వాడవచ్చు. పచ్చి వెల్లుల్లి తినవచ్చు. కాప్స్యూల్ రూపంలో తీసుకోవచ్చు అయినా సాధ్యమయినంతమేరకు వెల్లుల్లిలోని ఔషధగుణాలను పొందేందుకు దానిని గుణం కనబరిచేట్టువాడాల.

రాన్‌బాక్సీవారి గార్లిక్ పెర్ల్స్ ఎందుకు వాడాలి ?
రాన్‌బక్సీ పరిశోధన శాలలకు ప్రపంచంలో మంచి పేరుంది. పచ్చి వెల్లుల్లిలోని సుగుణాలన్నీ వాసనలేకుండా మీకు లభించేట్లు తయారు చేశారు. శుద్ధమయిన పచ్చి వెల్లుల్లి రసంలో వాసన పోగొట్టి, సులభంగా జీర్ణమయ్యే మెత్తటి కాప్స్యూల్స్‌ను వెల్లుల్లిలోని ఔషధ గుణాలు ఉత్తమ పద్ధతిలో లభించేటట్లు తయారు చేశారు.

రెండేసి గుళికలు రోజుకు రెండుసార్లు క్రమంతప్పకుండా తీసుకోండి.

రాన్‌బాక్సీవారి గార్లిక్ పెర్ల్స్
- ఉబ్బరము, అజీర్తి మాయమవుతాయి. గుండెలలో మంట తగ్గుతుంది.
- కొలెస్ట్రల్ స్థాయి తగ్గుతుంది.
- కీళ్ళనొప్పులు తగ్గుతాయి.
- తరచు జలుబు, దగ్గురాకుండా రక్షణ కలుగుతుంది.

రాన్‌బక్సీస్ గార్లిక్ పెర్ల్స్ ప్రతిరోజూ సేవించండి ఇది మంచి అలవాటు




మీరు తెలుసుకోవలసిన కొన్నియదార్థాలు

Solan/RGP3/80/TEL

"నీకు సరదా, నాకు నేర్పు ఉన్నాయి అంటావు."

"అవును."

"అవి చాలవు చిట్టీ !"

"ఇంకా ఏం కావాలి ? కావాలంటే మీరు కట్టిస్తున్నంతసేపు ఆరెంజి బోర్డరు ఆకుపచ్చ చీర కట్టుకొని మీ ఎదురుగుండా మీకు నచ్చేలా మీరు మెచ్చేలా కూర్చుంటాను."

"అది చాలదు చిట్టీ. అన్నిటికీ మించినది మరోటి ఉంది. అది కావాలి."

"మీకు నా అందాన్ని మించినది మరోటి కావాలా?" శకుంతలకి మళ్లీ సమపాళ్ళల్లో కోపం, ఏడుపు వచ్చేసాయి.

"అబ్బబ్బ శకూ ! లౌకికమైన విషయాల్లో కూడా నీ అందం, చీరల ప్రసక్తి తెస్తే ఎల్లా ? ప్రపంచంలో ఓ పాపిష్ఠిది ఉంది. అది చాలా పుణ్యాత్ములమూ, కొద్దిగా మాత్రమే పాపిష్ఠులము అయిన మనదగ్గర, బొత్తిగా కొద్దిగా ఉంది. దాన్ని డబ్బు అంటారు."

"ఎల్లైసీ వాళ్లనే చాలా పాపాత్ములున్నారటగా ! వాళ్లు మనలాంటి వారికి అప్పులిచ్చి పాప భారం తగ్గించుకొంటూరుట కదా !"

శకుంతల తను అనుకొన్నంత అమాయకురాలు కాదు. చాలా భోగట్టా సంపాదించింది. ఇంటి విషయంలో ఇదేదో గట్టి పట్టుదలలాగానే ఉంది; అనుకొన్నాడు శేషగిరి.

శేషగిరిలో చిన్న అనుమానపు మెరుపు మెరిసింది.

"ఎవరు చెప్పారు ?"

"చలపతి అన్నయ్యగారు !" శకుంతల శేషగిరి అనుమానాన్ని ధృవపరిచింది.

తనకు చిన్నప్పటి నుంచి స్నేహితుడు ప్రస్తుతం సహోద్యోగి, ఒకేవీధి వాస్తవ్యుడు అయిన చలం ఎలియాస్ చలపతి తనకి ద్రోహం తలపెట్టాడన్నమాట. ఈ చలపతి గాడిన్నాళ్లుగా ఏ సినిమాహాల్లో ఏ చెత్త చిత్రరాజం ఆడుతోందో, ఏ షాపులో అమ్ముడుపోని చీరలు చవకగా అమ్ముతున్నారో మాత్రమే శకుంతల చెవిలో ఊదుతూ ఉన్నాడు. ఇప్పుడు ఎల్లైసీలు, లోన్లు, స్థలాలు ఇళ్లు అంటున్నాడన్నమాట. వాడి పెళ్లాం కనకమహాలక్ష్మికీమధ్య పుట్టింటి ఆస్తి కలిసింది. దాంతో సీతమ్మ ధార దగ్గర చిన్న జాగా కొన్నాడు. అదంతా తన ప్రయోజకత్వమే తనే చిన్న భూమి కధి నాధుడనని విర్రవీగుతున్నాడన్నమాట, వెధవ ... అనుకొన్నాడు శేషగిరి మనస్సులో.

బయటికి మాత్రం— "అన్నయ్యగారింకా నీకేం చెప్పారు శకుంతలా ? సీతమ్మధార దగ్గర స్థలాల ఖరీదులు చెప్పారా ? ఎంతలో ఉన్నాయిట? చవగ్గా గాని మనకిప్పించగలరా?" అని తెలుసుకోగోరిన వారు అడిగే అంత శ్రద్ధగా అడిగాడు.

"అడగటం మర్చిపోయానండి" అంది శకుంతల నాలిక్కర్చుకుంటూ.

"గజం పాతికకి తక్కువుండదు. ఆరు వందల గజాలన్నా లేకపోతే మనకి చాలదు. స్థలం కొనడానికి పదిహేనువేలు కావాలి. అంటే సెకెండ్ హాండ్ ఫియట్ కారు ఖరీదంత. పైగా రోజు రోజుకి ఖరీదులు పెరిగిపోతున్నాయి."

"కారు ఖరీదులు పెరిగిపోతుంటే మనకేమండీ. మనకో కారుంది కదా !"

"నేను చెప్తున్నది స్థలాల ఖరీదులు."

"సరిగ్గా చెప్పరేం మరి. తొందరగా స్థలం కొందాం, అయితే."

"దేంతో ?"

"డబ్బుతో." శేషగిరి తన దగ్గర లేదన్నాడు.

"అప్పు చెయ్యండి !" శకుంతల సలహా ఇచ్చింది.

"ఎక్కడ ?"

"ఎల్లైసీలో."

"వాళ్ళు స్థలం కొనటానికి అప్పులివ్వరు. ఇళ్ళు కట్టడానికి మాత్రమే ఇస్తారు."

"మరి చలపతన్నయ్యగారు ఇల్లు కట్టుకోడానికి ఎల్లయిసీ అన్ని విధాలా సహాయం చేస్తుందని చెప్పారేం?" శకుంతల ఆశ్చర్యంగా అడిగింది.

"వాడు ఎల్లయిసీ గురించి ఎన్నయినా లైస్ చెప్తాడు. కనక మహాలక్ష్మి పేర్న ఏజన్సీ తీసుకొన్నాడు. మనలాంటివారి చేత పాలసీలు కట్టించి, కంపెనీ దగ్గర తన కమిషన్ తీసుకొంటాడు."

"పాలసీ ఏమిటి మధ్యలో ?"

"మనచేత ఏ లక్షకో మన జీవితాన్ని భీమా చేయించి పాలసీలమీద మనకు డెబ్బైవేలో ఎనభైవేలో అప్పు ఇప్పిస్తాడు. ఆ పాలసీ ప్రీమియమూ్నూ కట్టుకోవాలి. అప్పూ తీర్చుకోవాలి."


"అదొద్దులెండి. అన్నయ్యగారు స్థలమెల్లా కొన్నారో! యూనివర్శిటీవాళ్లిచ్చే జీతాల్తో అయుండదు."

"నాకు తెల్సు ఎల్లా కొన్నాడో! ఆ పద్ధతిలో కొనడానికి నా కభ్యంతరం లేదు. పైగా చాలా ఇష్టం కూడాను."

"అయితే కొనెయ్యండి ఆలస్యం చెయ్యకుండా."

"నా పెట్టెలో రెండు బట్టలు సర్దు బయల్దేరుతాను."

"హైదరాబాదుకా ?"



వనితలకు మనవి

కొత్త రకం వంటలు
క్లుప్తంగా వ్రాసి పంపితే
త్వరగా పరిశీలించ వీలు: సం.

వరిబీజము [బుడ్డ] లకు ఆపరేషన్ లేకుండ



మందుల ద్వారా చికిత్స చేయబడును. స్వయముగ రండి. పెండ్లికి ముందు తర్వాత దాంపత్యజీవితంలో అసంతృప్తి, ఇతర సెక్సు సమస్యలకు సలహాకై రూ. 5 M O. చేయండి.

**Dr. BALA, L.A M.S.V V.,**
తాలూకా ఆఫీసు ఎదుట, విజయవాడ 3.

ప్రఖ్యాతి చెందిన!
ఖటావ్ మిల్లు వారి
★ 100% పాలియస్టర్ చీరలు
★ వుల్‌వాయిల్, ఆఫ్ వాయిల్ చీరలు
★ షర్టింగులు, గ్లాసుకో ధోవతులు
★ డ్రెస్ మెటీరియల్సు, 2x2 రూబియా కాన్సు
★ స్కూలు యూనిఫారంలు ... వగైరాలకు
విజయ షోరూమ్
ప్రత్యేక ఖటావ్ మిల్లు వస్త్రముల షోరూమ్
ప్రభుత్వ హాస్పటల్ రోడ్డు,
గవర్నరుపేట ....... విజయవాడ - 2.

మూలశంకకు
త్వరగా
నమ్మకమైన
హెడన్సా
విరేపనముతో
చికిత్సను పొందండి
– శస్త్రచికిత్స
అవసరములేదు!

"కాదు. తణుక్కు."

"మధ్యలో తణుకెందుకు ?"

"అక్కడేకదా మీ తమ్ముడు సారధి ఉంది."

"వాడితో మీకేం పని ?" ఈసారి శకుంతల అనుమానంగా అడిగింది.

"అడిగావు గనక చెపుతున్నాను. మీ చలపతి అన్నయ్య ఉన్నాడే ఆ వెధవకి సిగ్గెక్కువ. అందుకని నీతో చెప్పకోలేదు. మొన్న కనకమహాలక్ష్మి బామ్మ పోతూ కనక మహాలక్ష్మికి పదివేలు రాసి పోయింది. అంతకు ముందు పుచ్చుకొన్న కట్నం డబ్బులు ఇవీ కలిపి వాడు కనకమహాలక్ష్మికి స్థలంకొన్నాడు. మీ బామ్మ పోయినప్పుడు అంత ఆస్తీ సారధి తీసుకొన్నాడు. అందులో నీకు రావల్సిన భాగం అడిగి తీసుకొంటాను. పైగా మన పెళ్ళికి మీ నాన్నగారు కట్నం ఇవ్వటం మర్చి పోయారు. అది అడిగి తీసుకొందామంటే ఆయన పోయారు. కనక దాని విషయం సారధితోనే మాట్లాడాలి" అని శేషగిరి విశదంగా తెలియబర్చాడు.

"సంతోషించాం తెలివితేటలకి. హాస్యం అన్నింటికి."

"నువ్వు అన్నింటికి సంతోషిస్తావు. అదే టెన్ ధవుజెండ్స్."

"బందరు బడాయిలు పోనిచ్చుకొన్నారు కాదు" అంది మూతి తిప్పుతూ శకుంతల.

"ఆ లడాయికి దిగటం, పూర్తిగా మీ గుంటూరు బామ్మ పోలిక. ఆ మూతి తిప్పడంతో సహా."

"మా బామ్మ జోలి మీకెందుకు ?" అని శకుంతల కోపగించుకొని దుప్పట్లోకి దూరి పోయింది.

మర్నాడు పౌర్ణమి. రాత్రి భోజనాలయ్యాక శేషగిరి, "తమలపాకులు, వక్కపొడి తీసుకురా!" అని శకుంతలతో చెప్పి తను చాపా దిండు తీసుకొని డాబా మీదకు వెళ్ళాడు. శేషగిరి చాలా పెద్ద ప్లానులో ఉన్నాడు.

శకుంతల తమలపాకుల పళ్ళెం తీసుకొని మెల్లిగా తల వంచుకొని మెట్లెక్కి వచ్చింది. చందమామ చల్లగాను, అందంగాను ప్రకాశిస్తున్నాడు. శేషగిరి పక్కనే, బాపు సినిమాలో సంగీతలా కూర్చుంది శకుంతల.

"తల వంచుకొని కూర్చుంటే శోభనపు పెళ్ళికూతుర్లా ఉన్నావు" అన్నాడు శేషగిరి.

శకుంతల, ముళ్ళపూడి డైలాగులా చిరు

# మేడ వేసిచూడు

నవ్వు నవ్వింది. "లా హి రి లా హి రి పాడ్దామా ?" అని ఉత్సాహంగా అడిగాడు శేషగిరి. మామూలుగా అయితే శకుంతల హడిలిపోయి, "వద్దమ్మో ! మీరు కబుర్లు చెప్పండి. మీ వళ్ళో నేను తల పెట్టుకొని వింటూ ఉంటాను. లేకపోతే నా వళ్ళో మీరు తల పెట్టుకొని పడుక్కోండి. నేను పాడ్తాను." అంటూ శేషగిరి పాట తప్పించేస్తుంది. అల్లాంటిదారోజు శకుంతల వంచిన తల వంచినట్టే ఊపి రాగాలాపన మొదలు పెట్టింది. శకుంతల కూడా పెద్ద ప్లానులో వచ్చింది !

శేషగిరికి క్షణకాలం అనుమానం వేసింది, ఈ ధోరణిలో శకుంతల గెలవవచ్చునని. అందుకని ముఖం మీద గంభీరత పులుము కొని శేషగిరి "శకూ ! నీతో ఓ ముఖ్య విషయం మాట్లాడాలను కొంటున్నాను" అన్నాడు.

"ఇలాంటప్పుడు ముఖ్యవిషయాలు కాదు మాట్లాడాల్సింది, ముఖం విషయాలు మాత్రమే మాట్లాడాలి. నీ మొహం చంద్ర బింబం అనో మరో అల్లాంటిదో అనాలి" అనేది మామూలుగా అయితే శకుంతల. కాని ఆ చరిత్ర సృష్టించబడుతున్న రోజున "చెప్పండి" అంది, కలువకన్నులతో శేషగిరిని చూస్తూ.

ఆ కళ్ళల్లో తన బొమ్మ చూసుకొన్న శేషగిరి పోనీ ఈ విషయం మరో రోజుకి వాయిదా వేద్దామా అనుకున్నాడు. కాని తను ప్రజ్ఞానిధి. తను ధ్యేయం నుండి మరల రాడు !

"అదే మనం కట్టబోయే ఇంటి సంగతి. అది ఎంత పైజుదిట ?" అని అడిగాడు.

"ఈ యిల్లంత ?"

"అరిపోతాం పూర్తిగా."

"పోనీ సగం అరుదాం."

"అంటే వెయ్యి చదరపు అడుగుల ఇల్లన్నమాట."

"అంటే చిన్నదా ?"

"కాదు. పెద్ద పెద్ద ఆఫీసర్లకి కూడా అంత ఇళ్ళుండవు."

"ఎందుకని ?"

"పెద్ద ఆఫీసర్లు ఢిల్లీ, బొంబాయి

లాంటి పెద్ద ఊళ్లల్లో ఉంటారు. అక్కడ అద్దె లెక్కువ."

"మనం ఢిల్లీలో ఉద్యోగం చేస్తే మన కామాత్రం ఇళ్లిస్తారా?"

"ఇవ్వరు. నేనంత పెద్ద ఆఫీసర్ని కాలేను."

"పోన్లెండి. బాధపడకండి. అందరు పల్లకి ఎక్కితే మోసేదెవరు?" శకుంతల సానుభూతి చూపించింది. శేషగిరికి వళ్లు మండింది.

"నీ మొగుడు పల్లకీ మోయాల్సినంత చిన్న ఉద్యోగి కూడా కాదు."

"పోన్లెండి. పెళ్లి ఊరేగింపులో పల్లకీ పక్కన ఊరేగింపుగా నడిచే మనుష్యులలాంటి వాళ్ళం! అయినా మనం పెద్ద నగరంలో లేము కదా! అందుకని మనం ఆ మాత్రం ఇల్లు కట్టుకోవచ్చు."

"టూపేరం ఓ పన్నెండడుగుల ఎత్తు పెడ్దామా?"

"ఆ మాత్రం ఉండకపోతే వేసంకాలం ఉండలేము."

"ఒక ఘనపు అడుగు లివింగ్ స్పేస్‌కి విశాఖ పట్నంలో నలభై అయిదు రూపాయల రేటుంది. మనం కట్టబోయే ఇల్లు పన్నెండు వేల ఘనపు అడుగులు."

"మన ఇల్లే కాకుండా, దాని అడుగులు కూడా ఘనమేనన్న మాట" శకుంతల అన్నీ ఘనంగా ఉండటం ఇష్టం. శేషగిరి ముఖం చిట్లించి,

"ఎంతవుతుందో తెల్సా అంత ఇంటికి." అని ప్రశ్నించాడు.

"ఘనంగానే అవుతుంది" అంది శకుంతల లెక్క కట్టబోయి కుదరక.

"యాభై నాలుగు వేలు" శేషగిరి చెప్పాడు.

"యాభై వేలు చేసుకోండి" శకుంతల బేరం పెట్టింది.

"కుదరదు."

"మీకంటే మనకి కూరలమ్మేవాళ్ళు నయం. నేనడగ్గానే అంతో ఇంతో తగ్గిస్తారు. మీరు మాత్రం తగ్గించరు. ఊళ్ళోవాళ్ళకైతే నలభై వేలని చెప్తారు. నేనడిగేసరికి ఎక్కడలేని బిగింపు వచ్చేస్తుంది." శకుంతల ముక్కు ఎగబీల్చ సాగింది.

(ఇంకా వుంది)

# హైదరాబాద్ నోట్‌బుక్

(15వ పేజి తరువాయి)

**ఫొటో స్టూడియోలు బంద్ :**

జంట నగరాలలోని 450 ఫొటో స్టూడియోలు, దుకాణాలతో సహా రాష్ట్రంలోని ఫొటో స్టూడియోలు ఆగస్టు 6న బంద్ పాటించాయి. హిందుస్థాన్ ఫొటో ఫిల్మ్స్ కంపెనీ రోల్ ఫిలిం ధరను హెచ్చించినందుకు నిరసనగా ఈ బంద్ జరిగింది. పిదప రాష్ట్ర ఫొటో గ్రాఫర్ల సంక్షేమ సంఘం సభ్యులు శ్రీ బి. రామస్వామి (భాగ్యనగర్ సినీ స్టూడియోస్) అధ్యక్షతనసమావేశమై ఫొటోగ్రాఫిక్ వృత్తిలోనున్నవారు ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించారు. ఫిల్ముల ధరలు తగ్గే వరకు పోరాడాలని తీర్మానించారు. ఈ కోరికలను తెలిపే విజ్ఞప్తి పత్రాన్ని హిందుస్థాన్ ఫొటో ఫిల్మ్స్ కంపెనీ హైదరాబాద్ శాఖ మేనేజరుకు అందజేశారు. సంక్షేమ సంఘం అధ్యక్షుడు శ్రీ వి. కోటేశ్వరరావు, సభ్యులు శ్రీ నాగేంద్ర, శ్రీ దేవనాథ ఆర్య మున్నగువారు ప్రసంగించారు.

**మతం—మతోన్మాదం :**

ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి ఆగస్టు 9న మక్కా మసీదులో ఇస్లాం గ్రంథాలయాన్ని ప్రారంభిస్తూ మతానికి, మతోన్మాదానికీ చాల వ్యత్యాసముందన్నారు. ఏ మతాన్నయినా చిత్త శుద్ధిలో అనుసరించే వారు ఎన్నటికీ మతోన్మాదులు కాలేరని అన్నారు. తనకు దేవాలయాలను, మసీదులను దర్శించే భాగ్యం కలిగిందని, ఎక్కడికి వెళ్లినా భగవత్స్వరూపమే సాక్షాత్కరిస్తుందని ఆయన అన్నారు. దేవాలయాలు, మసీదులు, చర్చిలు, తదితర ప్రార్థనా స్థలాలు మనుష్యులలో ఎప్పటికప్పుడు నవ చైతన్యాన్ని, స్ఫూర్తిని వెల్లివిరియ జేస్తాయని ఆయన అన్నారు. ఆయన మత కలహాలను ఖండిస్తూ, మత కలహాలను రెచ్చగొట్టే శక్తులు నేడు నీరసించాయని అన్నారు. వక్ఫ్ నిధులనుసక్రమంగా వినియోగించాలని, శిథిలావస్థలో ఉన్న దేవాలయాలను పునరుద్ధరించడానికి హిందూ దేవాలయాల చట్టంలో అవకాశం ఉందని, వక్ఫ్ చట్టంలోని అవకాశం కల్పించాలని ఆయన సూచించారు. ప్రారంభంలో మక్కా మసీదు నిర్వాహక సంఘాధ్యక్షుడు మీర్ అక్బర్ అలీఖాన్ స్వాగతం చెప్పారు. ఈ గ్రంథాలయ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం అయిదు లక్షల రూపాయలు యిచ్చింది.


**ఫోన్ రసికుని అరెస్టు :**

ఇంట్లో పెద్దలందరూ పనులమీద వెళ్ళిపోయాక పిదప ఫోను మోగుతుంది. ఇంట్లో ఉన్న వయసు పిల్లలు రిసీవరు ఎత్తుతారు. అవతలినుండి రసికకాల ప్రేమగీతాలు, మధురాలాపాలు వినిపిస్తాయి. కొంటె ప్రశ్నలు, సంకేతాలు ఒకటేమిటి? ప్రబంధ ధోరణంతా వెళ్ళి [illegible]. ఇది [illegible] ప్రతి ఇంట్లోను జరిగే సంగతి. ఎవరో, ఏమిటో ఎలా పట్టుకోడం? ఇలాంటి ఘనుడొకడు, నగరంలోని పేరు మోసిన ఒక హోటలులో రిసెప్షనిస్టుగా పని చేస్తూ, టెలిఫోన్ శృంగారం ప్రారంభించాడు. ఇలా చాలా మందితో సరసాలాడాడు. అతనిని కాచీగూడ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టరు శ్రీ ఎల్. ఎస్. రెడ్డి నాయకత్వాన సబిన్‌స్పెక్టర్ శ్రీ విద్యాసాగర్ ఆగస్టు 13న అరెస్టు చేసి, కోర్టులో హాజరు చేయగా, దండనాథుడు అతనికి జుర్మానా విధించాడు.

**ఉపశ్రుతి :**

మీరు ఇచ్చిన పారితోషికం ఒక 'చీర'[illegible] సరిపోతుంది అన్నారు [illegible] శ్రీ జి. కృష్ణ పరిహాసంగా. అవునౌను. ఎంత [illegible]! అన్నారు ఆకాశవాణి ఉద్యోగి శ్రీ [illegible] గోపాల కృష్ణ ఛలోక్తిగా.

—తిరుమల రామచంద్ర






(గతసంచిక తరువాయి)

"నేను యాభై అంటాననుకో ఏం లాభం?" శేషగిరి అడిగాడు అర్థంకాక.

"ఏం లాభం అని అడుగుతారేం! నాలుగు వేలు లాభం! ఖనాళ నాలుగు వేలు పొదుపు చేసినట్లే. పొదుపు చేసుకొంటూ పోవాలి ఇల్లు కట్టుకొంటున్నన్ని రోజులూను. అదీ నిర్వాకం అంటే!"

శేషగిరి తల పట్టుకొన్నాడు. శకుంతల మామూలుగా వెన్నెల రోజుల్లో లెక్కలడిగితే, మాయాబజార్లో ఎన్టీఆర్ "రసపట్టులో తర్కం కూడదు" అన్నట్టు "రసపట్టులో గణితం కూడా కూడదు" అంటుంది. అలాంటి దివాళ మంచి మూడులో ఉండి, లెక్కలు మాట్లాడుతుంటే, ఆశ్చర్యపోయాడు. ఇదంతా నిర్వాకం మీది ప్రేమని పోల్చుకోలేక సాయింతవరకు.

"తగ్గించడానికి నే నెవర్ని? మేస్త్రీనా, కంట్రాక్టర్నా! వాళ్లనడుగు! మువ్వడిగితే కూరలమ్మే అమ్మాయే కాకుండా వాళ్ళు కూడా తగ్గించవచ్చు. ఇంటికి యాభై వేలు అనుకొందాం మువ్వన్నట్టు, స్థలానికి ఓ పది హేనువేలు కావాలి కదా. మొత్తం ఎంత?" శేషగిరి మరోసారి వోటిన లెక్కడిగాడు.

"మొత్తం ఆరవై వేలనుకోండి." అని శకుంతల ఉజ్జాయింపున చెప్పింది. శకుంతల "వెన్నెల్లో మొగుడి సరసన ఉన్నప్పుడే కూడి కల గొడవ ఏమిటి?" అని అనకుండా ఏదో మరీ తప్పుకాని జవాబు చెప్పినందుకు శేషగిరి సంతోషించినా, "మరో అయిదువేలు నిర్వాకం చేసేవన్నమాట" అనకుండా ఉండ లేకపోయాడు.

"మరే" అంది శకుంతల. ఆ పిల్ల పొదుపు చెయ్యాలన్న గట్టి నిర్ణయంతో ఉంది.

"సరే మనకి కావల్సిన డబ్బు అరవై వేలని తేలింది. మనదగ్గరున్నది లెక్కవేద్దాం. మన సేవింగ్స్ ఎకౌంట్‌లో ఎనభై ఆరు రూపాయల యాభై పైసలందాకా ఉంది. మరి నీదాంట్లో?"

శకుంతల జమాఖర్చుల విషయంలో చాలా నిక్కచ్చిగా ఉంటుంది. శేషగిరిలా లావా దేవీలన్నీ నాలుగు హెడ్డింగుల కింద పెడుతుంది. అవి—

"నాడబ్బు" "మనడబ్బు" "మీ ఖర్చు" "మనఖర్చు."

శేషగిరి కంటూ విడిగా డబ్బుండదు. శకుంతల కంటూ విడిగా ఖర్చుండదు. శకుంతల చీర కొనుక్కోవడం 'మనఖర్చు' లోకి వస్తుంది. కొనాల్సిన విధి శేషగిరిదీ, అవసరం శకుంతలదీ కనుక. శకుంతలకి పుట్టింటివాళ్లిచ్చే డబ్బు 'నా డబ్బు' కిందికి వస్తుంది. శేషగిరి జీతాన్ని, మరి ఏక రకాల ఆదాయాన్ని 'మనడబ్బు'లో జమకడుతుంది. శేషగిరిని కట్టుకొన్న త్యాగానికిగాను, శకుంతలకి ఆ డబ్బు మీద అధికారం అటో మెటిక్‌గా శేషగిరి ఇంటిపేరు, గోత్రం, వీటితోపాటు అనేకమైన సంక్రమించిందని భావిస్తుంది. శేషగిరి కొన్నాళ్ళపాటు గొడవ చేసినా చివరికి ధర్మానే గెలిచి, శకుంతల పద్ధతి నిలిచింది.

"ఇంతపెద్ద మొగాడికి నా డబ్బు మీదికి దండయాత్ర రాబోతే తోసను."

"అలాగే అనుకో ఏంతుంది? నీ ఆంధ్రాబాంకు ఎకౌంటులో"

"అయిదో పదో ఉండి ఉంటుంది."

"అంతా ఖర్చుపెట్టేసావా?"

"ఏం చెయ్యను, మీకు ఓ ముచ్చటాలేదు. మొన్న బజార్లో గుంటూరు చీరలు చవగ్గా అమ్ముతున్నారని తెలిసింది..."

"ఎవరు చెప్పారు?"

"పశుపతి అన్నయ్యగారు."

"అప్పలస్వామి కొట్లోనేకదా అమ్మింది."

"మీకెలా తెలుసు?" శకుంతల ఆశ్చ ర్యంగా అడిగింది.

శేషగిరి ఆ కొట్టు ముందు పెట్టిన బోర్డు చూసాడు. న్యూస్ పేపర్లలో ప్రకట నలు చూసాడు. అందుకని తెలుసు. అటు

వంటి విషయాలు తెలిసినా శకుంతల చెవిన వెయ్యడు !

శకుంతల ప్రశ్నకి జవాబు చెప్పకుండా మాట తప్పిస్తూ,

"చలపతికి, అప్పలస్వామికి లావాదేవీలున్నాయి. ఆ కొట్లో నువ్వు కొన్న ప్రతీ చీరకి, చలపతికి అయిదు రూపాయల కమిషన్ ఇస్తానన్నాడుఅప్పలస్వామి" అన్నాడు శేషగిరి.

"నిజమా ?"

"అనుమానమా ? నువ్వు వాడి మాటలు ఈసారి పెడచెవిన పెట్టి, చీరలు కొనకు. అప్పుడు వాడి మొహంలో రంగులు చూడు"

"మనం ఇల్లు కట్టాలనుకొంటున్నాం కదా! అందుకని ఇంక వారం వారం చీరల షాపులకి వెళ్లను. నెలకోసారే కొంటాను. ఏమండీ అల్లాచేస్తే ట్రాన్స్‌పోర్ట్‌మీద సేవు చెయ్యొచ్చు కదా !"

"కొనడం మానేసి బట్టల విషయంలో కూడా పొదుపు చేద్దాం."

"నెలకోసారే కదా కొనబోతున్నది."

"ఎన్నిసార్లు కొంటున్నామన్నది కాదు ముఖ్యం. కొన్నప్పుడు ఎన్ని కొంటున్నామన్నది ముఖ్యం."

శకుంతలకి కోపం వచ్చేసింది. "మనం ఎప్పుడు కొంటున్నాంట? ఎన్ని కొంటున్నాంట. ఎప్పుడు కొన్నా, ఎన్ని కొన్నా, కొనేది నేను నా డబ్బుతో. మనం, మన డబ్బుతో కాదు."

"సరే అల్లాగే. మనం ఇల్లు కట్టుకోడానికి తణుకు నుంచి డబ్బు వచ్చే మార్గం ఏమన్నా ఉందా ?" శకుంతల తల అడ్డంగా ఊపింది. "ఆ దారికి అడ్డంగా చెట్లున్నాయన్న మాట. సరెల్లా!" శేషగిరికి నిజంగానే తోచలేదు.

"మీ ప్రావిడెంట్ ఫండ్ మాటో ?"

"అందులోంచి పెద్దగా ఏమీ ఇవ్వరు."

"ఆ ఎకౌంట్సాఫీసరు మీ ఫ్రెండేగా విందుకివ్వడు ?"

"వాళ్ల కంట్రిబ్యూషన్ ఇవ్వరు కదా! ఇంకపోతే నా కంట్రిబ్యూషన్. అది కూడా పూర్తిగా ఇవ్వటానికి రూల్సులేవు. అందుకని ఎంత ఫ్రెండయినా ఇవ్వడు."

"ఇంక స్నేహమేమిటి నా మొహం. ప్రతీ వాడూ నా స్నేహితుడు నా స్నేహితుడంటూ బడాయి చెప్తారు. బండదు వాళ్ళవన్నీ

## పెద్ద కథ

బడాయిలే. ఒక్క స్నేహితుడూ మీకు పిసరంత సహాయం చెయ్యడు మళ్లీ. చలపతి అన్నయ్యగారు ఏమూల ఏం జరుగుతున్నా వచ్చి అభిమానంగా నాతో చెప్తే, ఆయన కేదో స్వార్థం ఉందన్నట్టు మాట్లాడ్తారు. అన్నట్టు మీరూను ఆ ఎకౌంట్స్ ఆఫీసరు చిన్నప్పుడు గోళీలాడేవారని చెప్పారు కదా. ఆయనెప్పుడైనా మీరు గెల్చిన గోళీలు మీకిచ్చాడా ?" శకుంతల నిలదీసింది.

"లేదు" శేషగిరి నిజానికి ఎప్పుడూ గెలవలేదు. అతనికి గోళీలాడటం రాదు. కాని ఎంచక్కా శేషగిరితో గోళీలాడితే గెలుచుకోవచ్చునని ఆటవచ్చిన వాళ్లు అతన్తో ఆడేవారు.

"ఏం గొప్ప స్నేహితులున్నారండీ మీకు ! సరే ఆ పెద్దమనిషి మీకు ఎంతిస్తాడుట ఇస్తే..."

"ఇంకా అడగలేదుగా" శేషగిరి డిఫెన్సులో పడ్డాడు.

"ఉజ్జాయింపుగా చెప్పండి."

"పదివేలు. అదైనా అప్పుగా ఇస్తాడు. మళ్లీ ప్రతినెలా కొంత చొప్పున తీర్చాలి."

"ఏంచేద్దాం మరి ?" శకుంతల దిగులుగా అడిగింది.

"మానేద్దాం" అని శేషగిరి అనలేదు. అంటే శకుంతల వంచిన తల ఎత్తదు.

"మనం ఇంకో ఇల్లు కట్టద్దు, ఈ ఇంటి మీద మేడ వేసుకొందాం" అన్నాడు.


"మరి వెన్నెల్లో కూర్చోడం ఎల్లా ?" శకుంతలకి ధర్మసందేహం కలిగింది.


"పూర్తిగా మేడంతా కట్టద్దు. ఒక్క గది వేసుకొందాం. అదీ ముందువేపు వేసుకొందాం. వెనకవేపు వెన్నెలుంచు కొందాం."

"ముందువేపు నెందుకుట గది ?" శకుంతల అనుమానంగా అడిగింది. ముందువేపు గదివేస్తే అది చిన్నది వెయ్యవచ్చు. వెనకవేపు వేస్తే పెద్దది వెయ్యాలి. శేషగిరి బుర్ర చురుకుగా పని చేయగా ఆ మాట అన్నాడు. కాని ఆ విధమైన లాజిక్ శకుంతలకి నచ్చదు.

"ముందువేపు ఖాళీ ఉంచుతామనుకో — మనకున్నది ఆడపిల్లలు కదా ! చటుక్కున ఎదిగి వస్తారు. వాళ్లు అక్కడ సాయంత్రాలు నిలబడటం మొదలు పెడ్తారు. నువ్వు నాకోసం మీ హాస్టలు మేడ ముందు భాగంలో నిలబడేదానివి అల్లాగ ! దార్నపోయేవాడు నాలాంటి మంచివాడు, తెలివైన వాడు, అందమైన వాడు అవటం నీ అదృష్టం. అల్లాంటి అదృష్టం అరుదు కదా ! అందుకని మేడలమీద ఆడపిల్లలు నిలబడరాదు. 'వద్దు' అనటం కంటే, అవకాశం లేకుండా చెయ్యటం మంచిది అన్నాడు గాంధీ."

"అవును. ఆయన నాతోను అన్నారు. మీరు మరో వన్నెలాడి వలలో పడే అవకాశం లేకుండా చెయ్యటం మంచిది అని నేనే అక్కడ నిలబడూ వచ్చాను."






# మేడవేసి చూడు

"మరో అంటే అర్థం ?"

"మరోచోట గది వద్దు. ముందువేపే వేద్దాం అని అర్థం" అంది శకుంతల నవ్వుతూ. ఆ నవ్వటం వంచిన తల కొంచెం పైకి ఎత్తబడి, చంద్రుడితో పోటీ బడింది. ఆ మాటే శేషగిరి అనగా శకుంతల సంతోషించింది. ఇంతటో కథ సుఖంగా అంతం అవలేదు. ఆ సుఖం తాత్కాలికమైనది.

తలపెట్టిన ప్రతికార్యం అంత సులభంగా పూర్తవదు. అది బృహత్కార్యం అయితే ఆరుదశలు గడిస్తేకాని పూర్తవక పోవడం దాని ఆనవాయితి. అవి ఏమిటంటే—

1. ఉత్సాహం
2. విరుత్సాహం—నిస్పృహ
3. భయం
4. నిందారోపణ
5. అమాయకుల శిక్షణ
6. అపాత్రా భూషణ.

శకుంతల తలపెట్టిన నిర్వాకం చిన్నదేం కాదు. అందుకని శకుంతల ఈ ఆరు మెట్లు మీదుగా మేడ ఎక్కింది.

1. ఉత్సాహం :

శకుంతల పెందలాడే లేచింది. శేషగిరి కాళ్లను చేతులో తాకి కళ్లకద్దుకొంది. అప్పుడే కళ్లు తెరుస్తున్న శేషగిరి ఆశ్చర్యంగా నోరు తెరిచాడు. శకుంతల తెలుగు సినిమాలు చూస్తూ ఉంటుంది. అందుకని సినిమాల్లో హీరోలు ఏం కావాలని అంటూ ఉంటారో హీరోయిన్లు సిగ్గుపడిపోయి, పెద్ద ఆకులున్న మొక్క వెనక్కి పరిగెత్తి ఆపైన చీర కొంగుతో పెదిమలు తుడుచుకొని ఎందుకు బయటికి వస్తారో చప్పున గుర్తుకు తెచ్చుకొంది, ఆ నోరు తెరవటం చూసి.

'ఛీ! పాచి నోటితో అదేం బుద్ధమ్మా" అని కాస్త విసుక్కున్నట్టు నటించి, అది విసుగుకాదు అని సూచిస్తూ చిరునవ్వు నవ్వింది. ఆపైన "లెండి" అంది.

మేడమీద వెనకవేపు గది వెయ్యటానికి ఒప్పందం కుదిరి పోగానే శకుంతలకి ప్రపంచం అంతా ప్రేమతో నిండిపోయింది. కోయిలలు కూసాయి. తుమ్మెదలు అప్పుడే విచ్చుకొన్న పువ్వులమీద వాలాయి. రాజేశ్వరరావు సంగీతం, అందులో వేణువు వినిపించాయి. అందుకనే నిద్ర లేచేసరికి ఆ క్రితం రాత్రి తాలూకు హేంగోవరుతో శేషగిరి ఉద్దేశ్యాన్ని తప్పుగా అంచనా వేసింది.

శేషగిరికి శకుంతల చెప్తున్నది అర్థం కాలేదు. అందుకని లేవలేదు. శేషగిరి మారాం చేస్తున్నాడని శకుంతల అనుకొంది. అనుకొని మీదకు వంగి, నుదురుమీద ముద్దు పెట్టుకొని "నానీ! లేమ్మా" అంది ముద్దుగా.

"నేను నాని నా !" అని శేషగిరి ఆశ్చర్యపోయాడు. "అయితే..." అంటూ శేషగిరి తన పెదిమలు చూపిస్తున్నట్టుగా శకుంతల ఊహించింది. శేషగిరి అయితే అనలేదు. పెదిమలు చూపలేదు. శకుంతల తల అడ్డంగా ఊపుతూ,

"నా బంగారు కొండవిగా లేమ్మా!" అంది. "ఏమన్నాను?" అని ఒక క్షణం ఆగి "కొండ... అప్పలకొండ... నా అప్పలకొండ... ఛీఛీ నా... కాదు... తప్పు! తప్పు! స్వామి నీ కొండని కాదు ఛీఛీ అన్నది... అతను మా అన్నయ్యగారు పంపిస్తానని చెప్పిన మేస్త్రీ అతన్ని... లెండి! ఏమిటా బద్ధకం! ఇల్లా అయితే మనం ఇల్లు కట్టినట్టేలెండి. వెళ్లి అన్నయ్యగార్ని పిలుచుకు రండి" అని శకుంతల కంగారు పడింది. అనుకొన్నాక మేడ వెయ్యటం ఒక్కక్షణం ఆలస్యం అవటానికి తను ఇష్టపడదు !

శేషగిరి లేచి చలపతి ఇంటికి వెళ్లి పిలిచి వచ్చాడు. అతను వచ్చేసరికి శకుంతల చకచకా దూదిలాంటి ఇడ్లీలు వేసింది. గిన్నెని పళ్లెంకి దగ్గరగా జరుపుకుని చలం సుఖాసీనుడయ్యాడు.

"ఎవడ్రా ఆ బంగారు కొండ. ఇల్లు కడ్తాడు అని చెప్పేవుట శకుంతలతో" అని అడిగాడు శేషగిరి.

"అప్పలకొండ" అని సరిదిద్దాడు చలం.

"పోనీ వాడే"

"ఒరేయి శేషుడూ! ఇన్నాళ్లూ ఎవరైనా అంటే కోపం వచ్చేది కాని ఇప్పుడనిపిస్తోందిరా వాళ్లన్న దాంట్లో నిజం లేకపోలేదని" అని ఎఫెక్టు కోసం ఆగాడు చలం.

"ఎవరైనా ఏమనేవారు అన్నయ్యగారు!?" అని శకుంతల కుతూహలంగా అడిగింది. చలానికి కావలసింది అదే !

"వీడిది మట్టిబుర్ర అని."

"ఎవరా అన్నది ? ఒక్కపేరు చెప్పు !"

"ఎవరిదాకో ఎందుకు నేను! అప్పలకొండెవరో తెలియదు నీకు! మనకి పాలుపోసే సుబ్బమ్మ మొగుడి పేరేమిటి? అతను చేసే పనేమిటి?" శేషగిరి కిటువంటి ప్రశ్నల జవాబులు తెలియవు, అందుకని,

"మనకి పాలు పోసే అమ్మాయి పేరు సుబ్బమ్మా?" అని శకుంతలని అడిగాడు.

"కాదు సుబ్బలక్ష్మి" అంది కోపంగా శకుంతల.

"చూడు! నాది మట్టిబుర్ర అన్నావు. నీదే! మీకు పాలుపోసే అమ్మాయి పేరు సుబ్బమ్మ. మాకు సుబ్బలక్ష్మి పోస్తుంది. సుబ్బమ్మ మొగుడు అప్పలకొండ అయితే సుబ్బలక్ష్మి మొగుడు అప్పలాజీ అయి ఉంటాడు." అని శేషగిరి, చలపతిని మాటల్లో ఓడించగలిగినందుకు ఆనందిస్తున్న సమయంలో—

"ఆయన పిచ్చి మాటలు పట్టించుకోకండన్నయ్యగారూ! మీరు కొంచెం అప్పలకొండతో కాస్త మాట్లాడి పెట్టండి. ఇవాళ ఆదివారం కదా" అని అడిగింది శకుంతల.

# ప్రశ్నావళి!

ఓ. రామలక్ష్మి

**బి. వి. ఎస్. ఆర్. — రింగారెడ్డిపల్లి**

ప్రేమ అంటే ఇద్దరు స్త్రీ పురుషుల మధ్య శృంగారమే కదా?

ప్రేమంటే రెండు శరీరాల కలయికే కాదు. రెండు మనస్సుల ఐక్యత. రెండు దారుల కలయిక. రెండు వ్యక్తిత్వాల సమన్వయం. భిన్నత్వంలో ఏకత్వం సాధించడమే ప్రేమ. సెక్సు ఒక్కటే కాదు.

**ఎస్. ఆర్. ఆర్. — ఢిల్లీ**

పెద్దలు చెప్పిన మాట వినాలి అంటారు. వారే తప్పు దారిన నడవమంటే— ఆజ్ఞాపిస్తే?

వాళ్ళు పెద్దలు కాదని తెలుసుకోవాలి.

**వి. ఎస్. — గూడూరు**

మగవారి పేరు ముందు 'శ్రీ' ఉంచుతారు. ఆడవారి పేరు ముందు 'శ్రీమతి' ఉంచుతారు. మగవారి 'శ్రీ' ముందు 'మతి' ఉండదే. నిజంగా వుండదా?

శ్రీమతి అయ్యాక స్త్రీలకీ, ఒట్టి మిస్టర్‌గా వున్నవాళ్ళు పురుషులకీ మతి ఉండదని నా నుడి. తీరా పెళ్ళయ్యాక ఆడదాన్ని కూడా శ్రీమతి లేని రామలక్ష్మిగా మార్చి కలరు వినికి లాంటి వివేక వంతులు!

**కె. జి. డి. — ఎమ్మిగనూరు**

నేను కథలు బాగా రాస్తాను. (వాస్తవికానికి దగ్గరగా) కాని పలుకుబడి ఉన్న వాళ్ళ చెత్త కథలైనా ప్రచురిస్తారెందుకు?

ఆయా సంపాదకులని అడగాలి ఈ ప్రశ్న. అయినా 'నే బాగా' రాస్తా ననుకునే 'రచయిత్రి' ని ఇతరులని 'చెత్త' అనడంలోనే తెలిసిపోతూంది నీ బాధ. అందేత జెలసీ వున్నా యిలా బయటపడి పోకు!

**ఎ. పి. — విశాఖపట్నం**

ఎస్. ఆర్. సికింద్రాబాదు వారికి మీరిచ్చిన సలహాలు బాగున్నాయి. (25.7.80) దురదృష్ట వంతులకి సహాయం చేయవలసిందే. . .

కాని సహాయం చేసిన వారినే ఆడి పోసుకోడం అల్పుల లక్షణం. ఎంత బాధ పడకూడదనుకున్నా ఒక్కొక్కప్పుడు అలాంటి వారి మాటలు బాధ పెడతాయి. తమకేం లాభం లేకుండా వారు సహాయం చేయరు కనుక— ఎవరూ చేయరని అనుకుంటారు. అలాంటి వారికి నో దుర్గాబాయి, నో క్లబ్‌వాలా కూడా చాలా స్వార్థపరుల్లాగే కన్పిస్తారు. అంతెందుకు— అలాంటి వారికి సంఘ సేవ అంటే చాలా అల్పమైన భావం వుంటుంది. ఇలాంటి వారి మాటలకే కాదు, చేతలకి కూడా భయపడకుండా — నువ్వు చేయగలిగినది చేస్తూ పోడమే నిజమైన సంఘ సేవికుల లక్షణం అంటూ వుండేవారు క్లబ్‌వాలా. అదే నేనూ నమ్మతాను. అందుకే పాతని మరచి కొత్త పనులకి పునాది వేస్తూనే వుంటాను. ఎవరో ఏదో అన్నారన్నది కాదిప్పుడు ముఖ్యం. ఎంతమంది అనాధ శిశువులకి సాకే తల్లిదండ్రులని చూడగలమన్నదే పనిగా ప్రయత్నిస్తూనే వుంటాన్నేను.

**మధు — మాచేపల్లి**

మానవునికి అన్ని సక్రమమైన లక్షణాలు యిచ్చి లవ్ అనే దానికి బానిస కావడం వింతగా లేదూ?

మానవుడిని మనిషిని చేసేది అదొక్కటే.

సెక్సు అనేది నిత్యజీవితంలో ఎంతవరకూ తోడ్పడుతుంది?

నిత్య జీవితంలో అదొక భాగం మాత్రమే.

**కె. వి. ఎల్. — సికింద్రాబాద్**

... ఎవ్వరికీ చెప్పుకోలేదు. వారికి లేని వ్యసనం లేదు. . . ఇప్పుడిలా రోడ్డున పడేశారు దాని మూలాన ...

మీ సుదీర్ఘమైన ఉత్తరం చదివాక ఒక్కటే అనిపించింది, ఈ ఆడాళ్ళకిక ధైర్యం రాదా? అని. బ్రతుకంటే భయం వుండకూడదు. ఈనీచమైన బ్రతుక్కంటే ఒంటరిగా బ్రతకలేనా అని ఆలోచించండి. జీవితం యిలా చిక్కు ముళ్ళు పడితే తెంపాలి. అదొక్కటే దారి.

**టి. కె. ఎస్. కె. — సిద్ధవటం**

తెలుగు సంస్కృతిని, సంప్రదాయాలను రోజ రోజుకు దిగ జార్చుతున్న ఈ నాటి చలనచిత్ర పరిశ్రమపై మీ వ్యాఖ్య?

గొడ్డు గోతిలో పడితే, అందరూ తలో రాయి విసురుతారట. అలా వుంది మీరంటున్నది. ఒక్క చలనచిత్రాలేనా మన సంస్కృతినీ, సంప్రదాయాన్ని మట్టిలో కల్పుతున్నది? కాస్త చుట్టూ చూడండి. అంతర్ముఖులై చూడండి. ఈ దిగజారుడికి కారణాలు చాలా కన్పిస్తాయి.

**పి. ఆర్. డి. — కర్నూలు**

బాలమందిర్ చిరునామా యిప్ప ప్రార్థన.

చాలా మందికి పని కొస్తుందని యిస్తున్నా! ఇక్కడి పిల్లలు అనాధలు కూడా కాదు. క్రూరంగా, అక్కడా అక్కడా వదిలి వేయబడిన వారు. బాలమందిర్, చిల్డ్రెన్స్ హాస్పిటల్, జి. ఎన్. చెట్టి రోడ్డు, మద్రాసు —17. మీ అవసరాలు వారికి రాసి కనుక్కోండి.

**కె. జి. హెచ్. ఎల్. — కుప్పం**

సినిమాల్లో నటించే నటులకూ, జీవితంలో నటించే మనుషులకూ తేడా ఏమిటి?

జీవితంలో నటించి పబ్బం గడుపుకుంటారు. సినిమాల్లో నటించి డబ్బు సంపాదిస్తారు. ●

# మేడవేసి చూడు

"అల్లాగే చెల్లెమ్మా!" అన్నాడు సుబ్బారావు ఇడ్లీ తినటానికి నోరు తెరవబోతున్నవాడు.

తొమ్మిది గంటలకల్లా అప్పుల కొండ వచ్చాడు, చలం తీసుకొనిరాగా. అప్పటికి ఇంట్లో పెద్ద తలకాయలకి శకుంతల ఏదో హడావిడి చేస్తోందని అర్థమైంది.

"ఏమిట్రా శేషుడూ! ఈ హడావిడి?" అని సుబ్బారావు కొడుకుని అడిగాడు.

"ఏం లేదు నాన్నగారు! నిన్నరాత్రి నాతో మేడమీద గది వేద్దాం అని మేడమీద కూర్చుని శకుంతల అంది. చూద్దాం అన్నాను. పెద్దన్నేమో ఆ చలపతిగాడిని పిలుచుకు రమ్మంది. ఇవాళ ఆదివారం కదా! పైగా వాడి పెళ్ళాం ఊళ్ళో లేదు. ఇడ్లీలు తినటానికి కామోసు ననుకొని పిల్చుకొచ్చాను. వాడేమో ఇంకెవర్నో పిలుచుకువచ్చాడు. ఎందుకో తెలియదు. మిగిలిన ఇడ్లీలు తినటా నికైనా ఉండదు. వీడికి ఆ విషయంలో పోటీ ఇష్టం ఉండదు. మేడమీద గది విషయంలో నాచేత డబ్బు ఖర్చు పెట్టించడానికి తోడు తెచ్చుకొని వుంటాడు." అని శేషగిరి వివరించాడు.

"డబ్బు సినిమాలమీద, హోటళ్ళమీద కాకుండా మేడమీద ఖర్చుచేస్తే మంచిపనే! శకుంతలకైనా ఇన్నాళ్ళకి మంచి ఊహ వచ్చింది. దగ్గరుండి గది కట్టించు. చదువు కొన్న చదువుకి సార్థకతైనా ఏడుస్తుంది" అని తండ్రి అనుమతిచ్చాడు.

సినిమాల సరదా శకుంతలది. డబ్బు తగలేస్తున్న నింద తనది. హోటళ్ళ సరదా తనదా? గది కట్టిస్తున్న మంచి పేరు శకుంతలా? "చిత్రమైనదీ జగతీ...యూ... యూ" అని బయటికి పాట పాడేసాడు శేషగిరి భావయుక్తంగా.

"మరేనండి. ప్రపంచం మంచి తమాషా అయిందండీ! రోజు మీ యింటి ముంగిల్నుంచి పన్లోకి ఎడ్తానా అండి... నానేటనుకొంటూ ఉంటాను. ఈ ఇంటిమీద ఓ గదుంటే మాలావు బాగుంటుంది అని. మా యింటిది పోనీ అళ్ళకోగది నువ్వేసిచ్చిరాదా అంటుంది. దానికి పిన్నమ్మగారంటే మా యిది. ఇయాల ఆ ఊసే అనుకొంటున్నాం మీరు కబురెట్టేసారు."

"నువ్వు అప్పలరాజువా? కొండవా?"

"కొండనే నండి. మా తమ్ముణ్ణి కాసండి. మంచిరోజు మూచి పని మొదలెడ్తారండి. నా

దగ్గరో సిమెంటు బస్తా ఉంది. ఈ లోపల ఓ లారీడు సిమెంటు సెడ్డులో ఏయించి యుండి. మా తమ్ముడికి వ్యవహారం అప్పసెప్పి స్తాను. మీపనంటే సేతిలో పనొగ్గేసి మరీ సేస్తాడు.''

''కూలీల మాటో?'' శకుంతల రంగం లోకి దిగుతూ అడిగింది.

''నా తలమీద బారమెట్టేసాక మొయ్యక వావల్లవుతుందేటమ్మా! ఓ రప్పల కొండా! ఇల్లు కట్టియరా అసండి. వల్లించి కట్టి స్తాను. మరేటి సెయ్యక్కర్లేదు. కాలుమీద కాలేసుకొని కుర్చీలో కూర్చోడమే.''

''నువ్వు చెప్పాలేమిటి? నీ సంగతి నాకు తెలియదూ! అందుకే నిన్ను పిల్చుకొచ్చాను.'' అంటూ చలం పూసుకొని రేట్లు అవి మాట్లాడాడు.

''రాజమండ్రి నుంచి కలప తెచ్చిసుకొని తలుపులు గట్రా సేసుకొంటే నాలుక్కాలాల పాటు దిమ్మ సెక్కల్లా నిలబడి పోతాయి. మద్ది సెక్కలో ఆసే వుండదు'' అని శకుంతలకి అప్పలకొండ సలహా ఇచ్చాడు. ''ఈలోపల మా తమ్ముడు రాజాగారి పని పూర్తిచేసి రెడీగా ఉంటాడు'' అని హామీ ఇచ్చాడు.

సోమవారం వచ్చింది. శకుంతల శేషగిరిని ఎకౌంట్స్ ఆఫీసర్ దగ్గరకు తోలింది. శేషగిరి రిజిస్ట్రారువారి కార్యాలయంకి వెళ్ళి ఎకౌంట్స్ ఆఫీసర్ని కలుసుకొని వచ్చినపని చెప్పాడు. శేషగిరి పనిమీద వచ్చాడని తెలియ గానే ఆఫీసరు బిగుసుకొని పోయాడు. శేషగిరి అది గమనించి, కూడా గమనించనట్టు —

''ఏం గురూ! ఈ మధ్య పని వత్తిడా అసలు నల్లపూసవై పోయావు?'' అని అడిగాడు.

''అబ్బే! అంత పని వత్తిడేం లేదు'' అన్నాడవతలి వ్యక్తి మొహమాటంగా.

''అయితే కాయితం వెంటనే కదుల్చు. నేను ప్రావిడెంట్ ఫండ్ లోన్‌కి అప్లయి చేసాను''

''పిలవదు.''

''ఎందుకని?''

''రెండు రూల్సున్నాయి. రూల్సంటే పేపర్ వెయిట్లు!''

''ఎక్కడున్నాయి?'' శేషగిరి కోపంగా అడిగాడు.

''ఇదిగో ఇందులో'' అని తన టేబులు డ్రాయరు లాగి అందులోంచి పుస్తకం తీసాడు ఆఫీసరు. ''ఎంత వెయిటుందో చూసావా?''

శేషగిరి కళ్ళు లాగిన డ్రాయర్లో దొర్లుతున్న గుండ్రని గోలీలను చూసాయి.

''ఇంకా గోలీలాడుతున్నావా?'' అని ఆశ్చర్యంగా అడిగాడు. ఆశ్చర్యంగా అడగటంవల్ల కాస్త గట్టిగా అడిగాడు. ఆఖరి సీట్లో కూర్చున్న గుమాస్తా సుబ్బారావు తలెత్తి శేషగిరికేసి చూసాడు ''ఏమిటి విషయం?'' అన్నట్టుగా. అతని కుతూహలం గమనించి,

''మీ ఆఫీసరు, నేను చిన్నప్పుడు గోలీలాడే వాళ్ళం'' అని శేషగిరి సుబ్బారావుకి వివరించాడు.

ఈసారి సెక్షన్లో ఆఫీసరు దగ్గరున్న శేషగిరికి, ఆఫీసు చివరున్న సుబ్బారావుకి మధ్య కూర్చున్న గుమాస్తాలందరు తలెత్తి కుతూహలంగా వినటం మొదలు పెట్టారు.

''మీ ఆఫీసరు గోలీలు చాలా బాగా ఆడేవాడు. అసలు ఆటకంటే కూడా గోలీ లంటే ప్రాణం. మీ ఆఫీసరు నా దగ్గర గోలీలు గెల్చుకొని పట్టుకుపోయేవాడు. తన దగ్గరకొచ్చిన గోలీలు మాత్రం చెయ్యిదాటి పోనిచ్చేవాడు కాదు. ఓసారి నాకు పది గోలీలు ఓడిపోయాడు. ఇమ్మంటే...''

''వచ్చేవారం వచ్చి లోను తీసుకువెళ్ళు.''

''అబ్బే నా దగ్గర్లేవు. ఒట్టు! ఎంత ఒట్టువేసితే అంత ఒట్టు అని భలే ఏడ్చే వాడు.''

''ఎల్లుండి కీయన కాయితం తయారై పోవాలి సుబ్బారావుగారు'' ఆఫీసరు శేషగిరి ధోరణి మళ్ళించేందుకు మరో వ్యర్థప్రయత్నం చేసాడు.

''ఆ గోలీలు ఎక్కడ దాచేవాడో అని నేను ఇంకా కొంతమంది అనుకొంటూ ఉండే వాళ్ళం. గురూ! అప్పటికి నీకే ఉద్యోగం లేదు కదా. మరి ఈ డ్రాయర్లో దాచుకునేముందు ఎక్కడ దాచేవాడివి?'' శేషగిరి గట్టిగా ఇంకా ఆశ్చర్యపోతూనే అడిగాడు.

''మీ ఆఫీసరు డ్రాయర్లో గోలీలంటే అడుగుతున్నాను'' అని శేషగిరి గుమాస్తాలకి వివరించాడు.

''మధ్యాహ్నం వచ్చి చెక్ పట్టుకుపో''


''నువ్వు జవాబు చెప్పలేదు.''

''ఇవి మా అబ్బాయి మొన్న ఆదివారం నాతో ఆఫీసుకు వచ్చి ఇక్కడ మర్చిపోయి వెళ్ళాడు''

''అదా రహస్యం. నువ్వు మీ నాన్నగారి ఆఫీసులో దాచుకొనే వాడివన్నమాట. మంచి చోటే''

''ఇంకో గంటకిరా, రిజిస్ట్రారు సంతకం పెట్టించి చెక్ నేనే స్వయంగా రెడీచేసి ఉంచుతాను.''

(52వ పేజీ చూడండి)



దీర్ఘవ్యాధులకు ఉత్తమ వైద్యం!



దురభ్యాసములకులోనై దాంపత్యసౌఖ్యంపొంద లేనివారు,హెర్నియా. చర్మవ్యాధులకు పోస్టు ద్వారావరిబీజము(బుడ్డ). మూత్రవ్యాధులు, ఇస్నోఫీలియా, దమ్ము. ఉబ్బసమునకు ఆపరేషన్‌లేకుండ రండి.

డా॥ దేవర,
5/1,బ్రాడిపేట, గుంటూరు-2
బ్రాంచిలు: 26.నార్త్‌బోగ్‌రోడ్,మద్రాసు-17.
మార్వాడిగుడివద్ద,తెనాలి.ఫోన్:551.



దేహపుష్టికి ఆరోగ్యానికి
పండిత-డి గోపాలాచార్యులవారి
జీవామృతం
1898 నుండి ప్రసిద్ధి గాంచినది
ఆయుర్వేదాశ్రమం
(ప్రైవేట్)లిమిటెడ్
మదరాసు-17.



పళ్ల డాక్టర్లు చెబుతున్నారు
చిగుళ్ల బాధలు, దంతక్షయం అరికట్టడానికి,
నియమానుసారంగా పళ్లను బ్రష్ చేసుకొని,
చిగుళ్లను మాలిష్ చేసుకోవాలి.

ఫోర్‌హేన్స్ డబుల్ యాక్షన్ టూత్‌బ్రష్ వాడండి

మీ పళ్లను శుభ్రపరచడంతోపాటు చిగుళ్లను మాలిష్ కూడా చేయడానికి ప్రత్యేకంగా రూపొందించబడింది




పళ్లను బ్రష్ చేసుకోవడానికి, చిగుళ్లను మాలిష్ చేసుకోవడానికి ఫోర్‌హేన్స్ పద్ధతి నేర్చుకోండి. "పళ్లు, చిగుళ్లను గురించి తీసుకోవలసిన శ్రద్ధ" అనే రంగుల పుస్తకం ఉచితంగా కావాలంటే పోస్టు ఖర్చుకోసం 25 పైసల స్టాంపు జతపరుస్తూ ఈ చిరునామాకు వ్రాయండి: ఫోర్‌హేన్స్ డెంటల్ అడ్వయిజరీ బ్యూరో, డిపార్ట్‌మెంట్ నెం. B57-219, పోస్టు బేగ్ 11463, బొంబాయి 400 020. ఏ భాషలో కావాలో వ్రాయండి.

ఫోర్‌హేన్స్ టూత్ బ్రష్‌లు
ఇంటిల్లిపాది కోసం
అడల్ట్ (మీడియం మరియు సాఫ్ట్) * జూనియర్ * బేబీ

Regd. T.M: Geoffrey Manners & Co. Ltd.
219F-152 TEL


# మేడవేసి చూడు

(11 వ పేజీ తరువాయి)

"మాటమీద నిలబడాలి. మాటతప్పితే నీ డ్రాయర్లో గోలీలన్నీ లాక్కుంటాను. మీ అబ్బాయి జవాబు చెప్పకోలేక ఏ పనవుతుంది."

ఎకౌంట్స్ ఆఫీసరకిది కొత్తఅనుభవం. లోనుకోసం వచ్చినవాళ్లు బతిమాలుకోవడమే అతని అనుభవం కాని, ఇల్లా తెగించి గోలీలు లాక్కుంటామని బెదిరించిన వాళ్ళులేరు. శేషగిరికా ధైర్యం ఎల్లా వచ్చింది? తను చిన్నప్పుడు తన్తో గోలీలాడటం వల్ల వచ్చింది. ముఖ్యమైన ఉద్యోగాలు మునుముందు చెయ్యాల్సిన చిన్నపిల్లలు శేషగిరుల్తో గోలీలాడరాదని ఒక్కనీతి శతకకారుడైనా చెప్పక పోయినందుకు ఎకౌంట్స్ ఆఫీసర్ చికాకు పడ్డాడు. చింతించాడు. నిజంగా శేషగిరి అంతపని చెయ్యడేమో! ఇంతకుపూర్వం అతనెవర్ని బెదిరించినట్టు వినలేదు. కాని ప్రతీదానికి ఓ మొదలుంటుంది కదా! దీనికి ప్రెసిడెన్సు లేదు అని ఆఫీసుకాయితాలన్నింటిని కొట్టిపారేసినట్టు బెదిరింపుల్ని కొట్టిపారెయ్యడానికిలేదు. ఇవాళ శేషగిర్ని గోలీలాక్కోనిస్తే రేపు మరోడు చొక్కాలాక్కుంటాడు. అంతదాకా రానీయరాదు. ఇలా ఆలోచించి, "నీకు స్నేహితుడిని కనక ఒక గంట అంటున్నాను. ఇంకెవరికైనా పదిరోజులు మినిమమ్. మళ్లీ గంటపోయాకరా" అని పంపించేసాడు.

ఆరోజు శేషగిరి లోనుడబ్బు తీసుకొని ఇంటికి రాకపోతే నులకమంచం, పసుపుముద్ద రెడీ చేసేస్తానని శంకుంతల వాగ్దానం చేసింది. పైగా శేషగిరి చూస్తుండగా శేషగిరి నాయనమ్మ నులకమంచాన్ని స్నానాల గదివేపు పట్టుకువెళ్ళింది; సమయానికి అన్నీ అమరకపోతే ఎల్లాఅన్న ధోరణిలో. శాంతమ్మ "ఎందుకే నామంచం నీకు?" అంటే "పనుంది" అని ముక్తసరిగా జవాబిచ్చింది శకుంతల.

"అయితే స్నానాలగదికి ఓసారి పట్టుకుపోయి దానిమీద వేణ్ణీళ్ళుపోయ్యి. మంచంలో నల్లులున్నాయి." అంది ఆవిడ. శేషగిరి, శకుంతల మలకమంచాన్ని స్నానాలగదికి ఆ విధంగా చేరవేయడాన్ని చూసాడు. అది తన కోసమేనని అర్ధంచేసుకొన్నాడు.

శకుంతల అక్కడితో ఆగక తను స్నానం చేసే సమయానికి ఆ చలం గాడికి కబురు పెట్టినా పెడ్తుందని దూరాలోచన చేసాడు శేషగిరి. అంతే! అతన్లో ఎక్కడలేని తెగింపు వచ్చేసింది. బ్యాంకు మూసేలోపల చెక్ సంపాదించి దాన్ని క్యాష్ చేసుకొన్నాడు.

ఆసాయంత్రం పురోహితుడు వెంకట్రావు వచ్చాడు. "ఏముందీ, ఎప్పుడు కావాలంటే ముహూర్తం అప్పుడే పెట్టుకోవచ్చు. కాస్త పురోహితుడికి పంచెల చాపు కొనే వ్యవధి మీకుంటే చాలు. మిగిలింది నేను చూసుకొంటాను" అని శారదమ్మకి ధైర్యం చెప్పాడు.

శకుంతల ఇల్లలికి ఉత్సాహంగా అన్ని పనులు చకచకా చేసేసి, పండుగ వచ్చేసినట్టు ప్రకటించింది.

2. నిరాశ — నిస్పృహ :

సిద్ధాంతి చెప్పిన ముహూర్తానికి పని మొదలు పెట్టి నెల తిరిగింది. అప్పలకొండ చుట్టు, అప్పల్రాజు చుట్టు తిరిగేసరికి చెప్పులరిగేయి.

"పది సిమెంటు బాగులట్టుకొచ్చిండి. నా ఆలిస్యంలేదు" అని అప్పలకొండ చెప్పి, అవి ఎక్కడ దొరుకుతాయో చెప్పాడు. శేషగిరి కారులో అక్కడికి వెళ్ళాడు. అక్కడ సిమెంటు లేదని చెప్పారు. శేషగిరి తిరిగివచ్చి ఆ మాట ఆ సాయంత్రం అప్పలకొండతో చెప్పాడు.

"మీరేటని అడిగారు?"

"సిమెంటు కావాలని అడిగాను."

"నా నంపించినానని చెప్పారు కాదు గామోను."

"లేదు. చెప్పాను."

"బండి తీసికెళ్ళినారా ?"

"ఆఁ కార్లోనే వెళ్ళినాను."

"కొంప ముంచీసారు. మిమ్మల్ని చూసి ఏ ఇనిస్పెట్టరో అనుకొనుంటాడు. కార్లో ఎళ్తే ఇచ్చివియ్యరు. రిచ్చాల యెళ్ళాలా! మన సోములు రిచ్చాలో ఎల్లండి, ఆడే మాటాడి తెత్తాడు. డబ్బులాడి సేతికియ్యండి" అని అప్పలకొండ సలహా ఇచ్చాడు.

శేషగిరి ఆ విధంగా రెట్టింపు ధరకి పది సంచీల సిమెంటు సంపాదించాడు. పోలీసులకి పట్టిస్తానని బెదిరించాలి కాని అలా కొన కూడదని శకుంతల వాదించింది. ఇల్లా అయితే అనుకొన్న మొత్తానికి మేడ పడదని హెచ్చరించింది.

"ఈసారి నువ్వో, ఆ చలపతిగాడో వెళ్ళి బెదిరించి తెద్దురుగాని" అన్నాడు శేషగిరి.

సిమెంటు వచ్చాక అప్పలకొండ పని చేస్తుంటే చూసి చలం వచ్చి,

"ఏమ్మా! చెల్లెమ్మా, పని చెకచెకా జరిగిపోతోందా?" అని పలకరించాడు శకుంతల్ని.

"ఏం పనో! ఇంకా కంపకొనాలి!" అంది బెంగగా శకుంతల.

"శేషుడిని రాజమండ్రీ వెళ్ళి పట్రమ్మను. వాడు మహాబద్ధకస్తుడు. ఇక్కడేకొంటా నంటాడు ఇక్కడ ధరలెక్కువ" అని సలహా ఇచ్చి శేషగిరి కంట పడకుండా జారుకొన్నాడు.

శేషగిరి రాజమండ్రి వెళ్ళి కలప తక్కువ ధరకి కొని లారీలో వేసాడు. అదెంటికి చేరే సరికి, విశాఖపట్నంలో కొంటేనే చవక అవునేమో అన్న అనుమానం శకుంతలకి కూడా వచ్చే ఖరీదైంది.

క్వారీ నుంచి రాళ్ళురావడం ఆలస్యం అయింది. సిమెంటులోకి గవ్వ ఇసుక కొనడం మరో యజ్ఞం అయింది. శేషగిరి పట్టుకు వచ్చిన ఇసుక బాగాలేదని అప్పలకొండ తనే కొన్నాడు. అన్ని వస్తువులు సమకూరాక అప్పలకొండ, తనకి జ్వరం వచ్చింటన్నాడు. ఆపైన "రాజుగారి పని కొద్దిగుంది పోయిం దది పూర్తిసేసుకొనచ్చి మీ పని మొద లెడ్తాను. మొదలెడ్తే డీసిలింటను రైల్లా సెకసెకా సివరిదాకా నాగించేస్తాను" అని వాగ్దానం చేసాడు.

అప్పలకొండ వచ్చినరోజున వానపడింది. వాన పడనిపూట "కూలీ ఎదవలు పన్లోకి బకాయిలిత్తేగాని రామన్నారు. ఎడ్వాన్సిత్తే యెంటనే పని మొదలెడ్తాను. ఈ కట్టుడు పన్లో నాకంతా నట్టమేనమ్మా. మానుకో లేక సేత్తున్నాను." అని ఎడ్వాన్సు పుచ్చుకొని ఓరోజు పనివేసాడు.

ఈలోపల మరో ఆసామి "మాపని పూర్తి చెయ్యకపోతే నీ మాటదక్కదు" అని అప్పలకొండని బెదిరించి పట్టుకు పోయాడు.


అప్పల్రాజు "దోరబందాలదాక పని అవనీండి. సిటికెలో మీపని పూర్తిసేత్తాను" అనిచెప్పి అప్పలకొండని ఆ స్థాయికి రానిచ్చి ఆపైన మరోవారానికి అన్నమాట నిలబెట్టు కొని పని మొదలుపెట్టాడు.

మూడు నెలలపాటు ఇంటినిండా దుమ్ము, సిమెంటు,చిత్తికపొట్టు పుష్కలంగా తయారైంది. ఓ తెల్లచీర కట్టుకోడానికి కూడా శకుంతలకి వైముఖ్యం లేక పోయింది.

తెలుగు సినిమా ప్రపంచంలోని కథా నాయకులందరు పోటీపడి తమ చిత్రాల్ని వారానికో దాన్ని జనంమీదకి వదుల్తున్నారు. అవి చాలనట్టు బహు నాయకులున్నవి కూడా వస్తున్నాయి. శకుంతలకి అందులో ఒకటో రెండో తప్ప నెలకి చూడటానికి కుదరడం లేదు.

అప్పలస్వామి కొట్లో చీరలు కూడా రక రకాలవి వస్తున్నాయి. శకుంతల "ఇంటిమీద మేడ వేస్తున్నప్పుడు ప్రతీనెల రెండు చీరలు కొనాలంటే పడ్తుందా" అని సర్దేసుకొని ఒకటే కొనుక్కుంటోంది.

గోలీబకొనడమెందుకు దండుగ, అమ్మ చేసిన ఉండ్రాళ్ళతో ఆడుకుందామా!



ఇంత నిర్వాకం చేసినా, మేడమీద గది పూర్తికాలేదు. బ్యాంకులో డబ్బు తరిగిపోడం మాత్రం చకచకా జరిగిపోతూంది. వీడువస్తే వాడు రాడు. వాడువస్తే వీ డు రా డు. సిమెంటు దొరికితే రాయి దొరకదు. రాయి దొరికితే ఇనుము దొరకదు. శకుంతలకి అసలు గది పూర్తవుతుందా! అనిబెంగ మొదలైంది.

"ఏమే శకుంతలా ! ఓ ఆటవేద్దామా?" అని అడిగింది శేషగిరి నాయనమ్మ శాంతమ్మ.

"ఉత్సాహంగా లేదు అమ్మమ్మగారూ" అంది శకుంతల.

"అంత తొందరగా డీలా పడిపోరాదు. మీ మామగారి తండ్రి గొడుగుపేటలో ఇల్లు బాగుచేయిస్తుంటే పని ఒకోసారి మూడేసి నెలలు నాలుగేసి నెలలు ఆగిపోయేది. నేను ఎప్పుడు ఇల్లా డీలా పడిపోలేదు."

"మీరంతా అంతంత పెద్ద పనులు చేయించారా! నేను ఈ చిన్న గది వేయించ లేక పోతున్నాను. ఈ జన్మలో ఈ పని పూర్తవదు. మొదలుపెట్టి అర్నెల్లయింది అప్పుడే."

"అంత నిరాశ, నిస్పృహ పనికిరావే మరీను. ఓ ఆట ఆడి మీ అత్తగారి కాయల్ని చంపిమూడు, మంచి ఉత్సాహం వస్తుంది" అంది శాంతమ్మ ఆశగా.

శకుంతల తనకా ఆశ లేనంది. సగమంతు డిదే భారం అంది. "మా ఆయన కట్టడానికి ఒప్పుకున్నప్పుడే అనుకొన్నాను పూర్తవదని" అంది.

ఇల్లా చాలా విధాలుగా తన దిగులును వ్యక్తపరచింది. శేషగిరి "ఔతుంది శకూ! చూస్తూ వుండు. పంచవర్ష ప్రణాళికలే పూర్తవుతున్నాయి. మేడమీద గదులు అవవా! అప్పుడుగాని ఈ చలం కనిపించడం లేదేమి మధ్య? మనింట్లో మధ్య చేస్తున్న పెడుపులో భాగంగా ఉపకారం పొద్దున్న ఇడ్లీలు చేయడంలేదా?" అని అడుగుతూ వచ్చాడు.

3. భయం :

"ఏడ్వాన్సు పుచ్చుకొన్నమేరకు పనిచేయ్య లేదు అప్పలకొండ. ఎగకొట్టాడు కదా!"

"ఎకౌంటులో ఇంక మూడువేలు ఉంది. పనేమో బోలుడుంది. ఏం చేస్తావో ఏమో! మద్దిచెక్కతో కట్టిస్తేపోయేది. రాజమండ్రి నుంచి టేకు తెచ్చారు. అది ఇంతకూ, మంచి టేకేనో కాదో !"

# మేడ వేసి చూడు

శకుంతల రకరకాల బెంగలు పెట్టు కోవడం మొదలుపెట్టింది. బెంగలు భయం లోకి దించాయి. రాత్రి కలలురావటం మొదలు పెట్టాయి. అందులో అప్పలకొండపెద్దపెద్ద మీసాలు పెట్టుకొని హ్హా హ్హా అని నవ్వుతూ రావటం మొదలు పెట్టాడు. సిమెంటు బస్తాలన్నీ ఇసక బస్తాలయి పోయినట్టు, డాములు బ్రిడ్జిలు కూలిపోతున్నట్టు, మేడలు వాలిపోతున్నట్టు కలలు వస్తున్నాయని శకుంతల శేషగిరితో చెప్పింది. "చివర్లో కంసుడికి కృష్ణుడుమీద అలాగే కలలు వచ్చేవిట. అంటే పని పూర్తికావస్తోందని అర్థం. మనకి మోక్షం త్వరలోనే ఉంది" అని శేషగిరి ఫ్రాయిడ్‌మీద ఒట్టేసి చెప్పాడు.

శాంతమ్మ అప్పన్నకొండకి వస్తానని దండం పెట్టుకోమంది. శారదమ్మ కనక మహాలక్ష్మికి రెండు కొబ్బరికాయలదాకా మొక్కుకో వచ్చని సూచించింది. చలం ఏ మేస్త్రి ఎవరిదగ్గర ఎంతపుచ్చుకొని ఎగ కొట్టాడో, ఏ ఇల్లు ఎంతవరకు వచ్చి ఎన్నినెలలు ఆగిపోయిందో కథలుగా చెప్తూ వచ్చాడు.

పెద్ద కూతురు శారద తనకి జామెట్రీ బాక్సు కావాలంది. రెండో కూతురు పద్మ పెయింట్స్ చాలంది. శకుంతల లేవు పొమ్మంది.

"ఇంత కష్టపడి మనునిర్వాకం చేస్తుంటే ఇంట్లో అందరు అర్థం చేసుకోవటం, సర్దు కోవటం నేర్చుకోండి. మీనాన్నగారి జామెట్రి బాక్సు మామ్మగారు అటకమీద దాచారుట. తీసుకొనివాడు."

"అందులో చివైడర్సు లేదు, చూసాను" అంది శారద.

"అమ్మా! పోనీ సిఫాబిక్ పెయింట్ ట్యూబ్స్ తీసుకోనా ?" అని అడిగింది పద్మ తల్లిని సంతోషపరుద్దామని, కొత్తవి అడగకుండా.

"అవి మళ్ళీ కొనాలంటే బోలుడు డబ్బు తగలెయ్యాలి. అసలే మీ నాన్నగారి జీతం ఈ కట్టూ ఆ కట్టూ పోను చేతికి నాలుగొందలే వస్తోంది. ఈ సంసారం ఒడ్డునెల్లా పడుతుందో భగవంతుడికే తెలియాలి. ఈ మేడమీద గది వెయ్యటం ఈ జన్మకి పూర్తికాదు!"






బ్రాంచీలు
1. పట్టాభి మార్కెట్......మచిలీపట్నం
2. శేషయ్య వీధి.........విజయవాడ-1
3. ట్రంకు రోడ్డు.........నెల్లూరు
4. G కార్ స్ట్రీట్.........తిరుపతి
5. గాంధీ రోడ్డు.........తిరుపతి
6. సుభాష్ రోడ్డు.........అనంతపురం
7. ఎవెన్యూ రోడ్డు.........బెంగుళూరు
8. గాంధీ బజారు.........బెంగుళూరు
9. గాంధీ బజారు.........షిమోగా
10. మునిసిపల్ మార్కెట్.........కర్నూలు
11. జయంతి బిల్డింగ్స్.........బెంగుళూరు
12. మద్రాసు రోడ్డు.........కడప
13. రామన్‌కోయిల్ స్ట్రీట్.........చిత్తూరు
14. నాగులకుంటరోడ్డు...నంద్యాల
15. గాంధివిగ్రహంవద్ద - నర్సరావుపేట

16. అమ్మవారిశాలవద్ద, మార్కాపురం.

"అమ్మా! ఆ గది పూర్తయ్యాక అందులో మేం చదువుకో వచ్చుకదా !" శారద ఉత్సాహంగా అడిగింది.

"పోండి. అది పూర్తయ్యాక రండి. అప్పుడు చెప్తాను" అని శకుంతల కసురు కొంది.

4. నిందారోపణలు:

"నేను మేడమీద గది వేద్దామని అన్నానే అనుకోండి. వద్దు. అది మనవల్ల అయ్యేపని కాదు అని మీరు చెప్పద్దూ!"

"అయినా మీరెంత లోను అడిగితే అంత లోను ఆ ఎకౌంట్సాఫీసరు శాంక్షన్ చెయ్యటం ఎందుకు? జీతం అంతా తెగ్గొ య్యటం ఎందుకు? ఆయన గోలీల గొడవ మీకెందుకు? మరి ఆయనకు కోపం వచ్చిం దంటే రాదూ! కోపం వచ్చిన ఎకౌంట్సా ఫీసరు జీతం తెగ్గొయ్యక ఊరుకుంటాడా?"

"పిల్లలు జామెంట్రీ బాక్స్, వాటర్‌కలర్ బాక్స్ అడగగానే కొనిపెట్టాలా?" ఈసారి శేషగిరి జవాబు చెప్పాడు—

"కొనిపెట్టకపోతే క్లాసులోంచి పంపించే స్తామని వాళ్ల మిస్సులు చీట్లు పంపించారు. నువ్వే ఆ చీటీలు చదవనన్నావుట మరి. నేను చదివి కొన్నాను."

"అల్లాంటి చీట్లు చదవటం మానేస్తే ఎప్పకే చేతులు నొప్పెట్టి వాళ్లే మానేస్తారు రాయడం. అవి కొనమని ఆ స్కూల్లో మిస్సులు అడగ్గానే కొన్నారుకాని నేను అప్పల కొండ సంగతి కనుక్కోండి అంటే కనుక్కొ న్నారా? రెండ్రోజుల్లో మేడగది పూర్తి చెయ్యకపోతే డొక్కచించి డోలుకడ్తానన్నారా? అయినా మీకు దొరకక దొరక్క ఆ అప్పల కొండే దొరికాడా ?"

"నాకు దొరికాడా! నేను అతన్ని పన్లో పెట్టానా! నువ్వూ... మీ అన్నయ్యా చలపతీ..."

"ఇంక మాట్లాడకండి. ఇన్ని ఇబ్బం దులకీ మీరే కారణం. శుభ్రమైన చీర కట్టుకొని, అందంగా తయారై ఆర్నెల్ల యింది. పట్టుచీర కొనుక్కొని పదినెల లయింది. తెలుగు సినిమా చూసి పన్నెండో పధ్నాలుగో రోజులు అయింది. ఇన్ని త్యాగాలు నేను చేసినా ఏం లాభం! మీకు చీమ కుట్టి నట్టయినా లేదు."

"పోన్లే కాని అగ్గిపెట్టె ఎక్కడ పెట్టావు?"

"సిగరెట్లు ఆగలెయ్యటానికేనా? సిగరెట్లు తాగి రూపాయలకి రూపాయలు తగలే స్తున్నారు. నేనుఎంత పొదుపుచేస్తే మాత్రం ఏం లాభం ! వెధవ అలవాట్లూ మీరూనూ. ఎవరు నేర్పారో ఏమో కాని, మీ అంత ఉద్యో గస్తుడే కదా అన్నయ్యగారు ఆయనెందుకు కాల్చడు? మీ రెందుకు కాలుస్తారు?"

"నాగేశ్వర్రావులా నేను సిగరెట్లుకాలిస్తే బావుంటుందని నువ్వు నావెంటపడ్డావు కనుక. అల్లా కాలుస్తే చేతులు విరగ్గొడ్తానని వాడి పెళ్ళాం ప్రతిజ్ఞ పట్టింది కనక."

"సంతోషించాను."

## ఉద్యోగుల ఊగులాట

ప్రస్తుతం ఉద్యోగం దొరకడం
కొండను త్రవ్వి ఎలుకను పట్టడం లాంటిది
పని లభించిందా ! స్వేచ్ఛకు
ఉచ్చు పడ్డట్టే లెక్క !
జీతాలు మాత్రం గొరెతోక
గిరిలోనే గిరగిర తిరగాలి
ఉన్న కాసిన్ని రాళ్లతోనే సరిపెట్టుకోవాలా ?
హోదాకు మర్యాదగా
మస్కాతో తప్పకోవాలి
గోదాలో దిగితె
సంసారం మిర్చీలా కారం
సమస్యల సంపుటి తిరగబడి
తట్టుతగిలి, అట్టకడుతాయి;
సైడ్ బిజినెస్ ఆసరాలేకుంటె
ఉద్యోగం కాదది
ఆర్థిక నరకం.

— యస్. యస్. రెడ్డి

"ఎన్నాళ్ల కెన్నాళ్లకు! అదే నాకు టెన్ థవుజెండ్స్."

"నా ఖర్మ! మనిద్దరిని ముడి పెట్టిన బ్రహ్మదేవుడిది తప్పు."

5. అమాయకుల శిక్షణ :

శేషగిరి చేత శకుంతల సిగరెట్లు మాన్పించేసింది. పిల్లలకి కాడ్‌బెరీలు, ఆయిస్ క్రీములు కొనడం మానేసింది. అయినా రెండుకొసలుకలవలేదు. పనిమనిషినిమాన్పించి తనే పనిచేసుకోడం మొదలు పెట్టింది. ఆపైన అశ్రమకి ఇంట్లో అందరిమీద కస్సుబుస్సు మనడం మొదలు పెట్టింది.

"వద్దమ్మా శకుంతలా ! మీ మామగారు సర్దుతారు ఏమైన డబ్బుకావాలంటే" అంది అత్తగారు శారదమ్మ.

"ఈ గది నా నిర్వాకంతోనే పూర్తి కావాలి" అంది శకుంతల ధృఢ నిశ్చయంతో.

"నానేటి సేసానని నన్ను మాన్పించినావు" అని అడిగింది పనిమనిషి.

"వచ్చేనెలనుంచి పన్లోకి వద్దూగాని" అని శాంతమ్మ ఆ మనిషి చేతిలో పది రూపాయలు పెట్టింది.

"ఇన్నిగొడవలు మీవల్లే" అని శకుంతల శేషగిరిని దూరంగా ఉంచేసింది.

6. అపాత్రా భూషణ :

తలపెట్టినపని పూర్తవకుండా పోదు కదా! ఒకరోజున పూర్తయింది. పురోహితుడు వెంకట్రావు వచ్చి పూజ చేయించి మరో పంచెలచాపు పట్టుకువెళ్ళాడు.

"సాధించావు చెల్లెమ్మా!" అంటూ వచ్చాడు చలం.

"మీ మనసు మంచిది అన్నయ్యగారు. మీరు మంచి మనసుతో మేడమీద గదివేసుకో మన్నారు. మా మనసులో ఆ ఉద్దేశం కలిగించారు."

"ఒరేయి శేషుడూ ! నేచెప్తే విన్నావురా! నా మనసు మంచిదిరా, ఎప్పుడూ నీ మంచి కోరుతూ ఉంటుంది."

"ఏడవలేక పోతుంది"

" దానికి తీరుబడి లేదు"

"రేపు ఆదివారం తీరుబడిచేసుకో !"

"ఏమిటి చెల్లెమ్మా! వీడు రేపుఆదివారం తీరుబడి చేసుకో అంటాడు ? ఇడ్లీలుగాని చేస్తున్నావా ? ఇవాళ మీ వదిన ఊర్నుంచి వస్తోంది. రాగానే రేప్పొద్దున్నకి..."

"మీ యింట్లో ఏమీ పెట్టుకోకండి. రేప్పొద్దున్న ఇడ్లీలు వేస్తున్నాం. మీరు, వదినా రండి" అంది శకుంతల మంచి మనసుతో.

"ఎందుకు నీకు శ్రమ !" చలపతి మాట వరుసకి అన్నాడు.

"మావెయ్యి పోనీ" అన్నాడు శేషగిరి.

"ఆయనకి మనం ఋణపడి ఉన్నాం! ఆయన సాయంలేకుండా మనం ఈ గది కట్టగలిగే వాళ్ళమా ?"

"ఏమిటట ? వీడుచేసిన బోడి సాయం!" శేషగిరికి వళ్లుమండి అడిగాడు. ఎవరు జవాబు చెప్పలేదు.

[అయిపోయింది]